జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :03 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 26 సెప్టెంబర్ 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక
CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక
ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...
9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.
వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.
పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....
మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్
తారీఫ్
బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/-
బ్లాక్ & వైట్ పేజి
బ్యాక్ పేజి : 20,000/-
ఇన్నర్ పేజి : 20,000/-
ఫ్రంట్ పేజి : 30,000/-
ప్రకటనదారులకు విజ్ఞప్తి...
గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

# మెగా డిఎస్సీని సాధించి చూపాం

## ఇక ఏటా డిఎస్సీ నిర్వహిస్తాం

### అభ్యర్థులకు నియామక పత్రాలు అందించిన బాబు



అమరావతి: మెగా డీఎస్సీ సాధ్యమా అన్నారు.. మెగా డీఎస్సీని సూపర్ హిట్ చేసి చూపించామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వెలగపూడిలోని సచివాలయం సమీపంలో ఏర్పాటు-చేసిన వేదికపై 15,941 మంది మెగా డీఎస్సీ విజేతలకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. 150 రోజుల్లోనే డీఎస్సీ పూర్తి చేసిన.. విద్యాశాఖ మంత్రి లోకేశ్‌ను అభినందించారు. ఈ రాష్ట్రంలో పేదరికంలేని సమాజం రావాలి.. అది విద్య ద్వారానే సాధ్యమవుతుంది. అందులో టీచర్లదే కీలక పాత్ర. పిల్లల భవిష్యత్తు మారుస్తారనే టీచర్లను ఎక్కువగా గౌరవిస్తాను. నేను రాజకీయాల్లోకి రావడానికి ఎకనమిక్స్ ప్రొఫెసర్ డీఎల్ నారాయణ ప్రోత్సహించారు. యూనివర్సిటీ క్యాంపస్ నుంచే ఎమ్మెల్యేగా పోటీ- చేశా. ఎమ్మెల్యేగా ఎన్నికైనరెండేళ్లకే మంత్రి అయ్యాను. మనల్ని ప్రోత్సహించే వారుంటే ఆకాశమే హద్దుగా ఉంటుంది. పిల్లల్లో నైపుణ్యాలను ఉపాధ్యాయులే గుర్తించాలి. ప్రపంచ మార్పుల మేరకు ఏపీ యువత విద్య అభ్యసించాలి. పిల్లల మనోభావాల మేరకు చెబితే మంచి ఫలితాలు వస్తాయని చంద్రబాబు అన్నారు. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు డీఎస్సీలో టీ-చర్లుగా ఎంపి-కై-న 15,941 అభ్యర్థులకు నియమాక పత్రాలను అందజేశారు. కొద్దిసేపు టిచర్లతో ముచ్చటించి వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. అనంతరం సభను ఉద్దేశించి చంద్రబాబు ప్రసగించారు. ఇకపై ప్రతిఏటా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని నిరుద్యోగులకు శభవార్త చెప్పారు. ఏపీలో చేతకాని పక్షం ఉందని కీలక వ్యాఖ్యలు చేశారు. మంచి చేయదు.. మంచి జరుగుతుంటే ఓర్వలేదని ఆరోపించారు. గతంలో పోస్టింగుల కోసం పైరవీలు చేసే పరిస్థితిని గుర్తు చేశారు. కానీ టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రతిభ ఆధారంగానే పోస్టింగులు వచ్చాయని చెప్పారు. వైసీపీ హయాంలో ఇంగ్లీష్ మీడియం పేరుతో విద్యావ్యవస్థ నాశనం అయ్యిందని చంద్రబాబు మండిపడ్డారు.

తొలి సంతకం మెగా డీఎస్సీ ఫైల్ పైనే పెట్టానని చంద్రబాబు తెలిపారు. టీ-చర్లుగా నియామక పత్రాలు తీసుకున్న వారిని అభినందించారు. అవినీతి లేకుండా.. పారదర్శకంగా డీఎస్సీ పక్రియ చేపట్టి.. టీ-చర్ల పోస్టింగ్ ఇచ్చామన్నారు. బాబు షూరిటీ-.. జాబ్ గ్యారెంటీ- అని చెప్పాను.. దాన్ని నిజం చేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. రూ. 10 లక్షల కోట్లు- పెట్టు-బడులకు ఎంఓయూలు కుదుర్చుకున్నామని పేర్కొన్నారు. వాటి ద్వారా నిరుద్యోగులకు 10 లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. 15 ఏళ్లల్లో 14 సార్లు డీఎస్సీని పెట్టి, 1,96,619 ఉద్యోగాలిచ్చామన్నారు. ప్రతి ఏడాది డీఎస్సీ ఉంటుంది.. నిరుద్యోగులు ప్రిపేర్ అవుతూ ఉండాలని ఆయన సూచించారు. డీఎస్సీని అడ్డుకునేందుకు 106 కేసులు వేశారని మండిపడ్డారు. అన్ని ఇబ్బందులను అధిగమించి డీఎస్సీ నిర్వహించిన లోకేష్ టీ-ంను చంద్రబాబు అభినందించారు. మహిళలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు తెచ్చాం.. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని సూపర్ జీఎస్టీ తెచ్చారు.. ధరలు తగ్గించారని పేర్కొన్నారు. విద్యా రంగంలో సంస్కరణలు తెస్తున్నాం.

## శ్రీశైలం,సాగర్‌లకు పెరుగుతున్న పర్యాటకులు



పూర్తిస్థాయికి రెండు జలాశయాలు

ఆయకట్టు రైతుల్లో ఆనందం

2లో..

## ఉద్యోగుల సమస్యలపై మండలిలో వాడీవేడీ చర్చ

జీపీఎఫ్ సొమ్మును దారిమళ్లించిన గత వైకాపా ప్రభుత్వం

బకాయిలు దశలవారిగా చెల్లిస్తున్నామన్న మంత్రి కేశవ్

ఆర్థిక మంత్రి వ్యాఖ్యలకు నిరసనగా బొత్స వాకౌట్

ఉద్యోగులకు గత ప్రభుత్వం పెట్టిన బకాయిల చెల్లింపునకు దశలవారీగా చర్యలు తీసుకుంటున్నట్లు- తెలిపారు. ఈ క్రమంలో ఉద్యోగుల సమస్యలపై మంత్రి పయ్యావుల కేశవ్ ఇచ్చిన సమాధానంపై విపక్ష నేత బొత్స సత్యనారాయణ అసంతృప్తి వ్యక్తం చేశారు.



2లో..



2లో..

## బాధ్యతారహితంగా జగన్ వ్యవహారం

రప్పా..రప్పా అంటూ చేస్తున్న వ్యాఖ్యలు దుర్మార్గం

సంఖ్యాబలం లేకుండా విపక్షహోదా ఎలా కోరుతారు

ఎన్టీఆర్ హయాం నుంచి రాజకీయాల్లో ఉన్నాం

ఇలాంటి దుస్థితి గతంలో ఎప్పడూ చూడలేదు

అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆవేదన

శాసనసభలో రాష్ట్రంలో శాంతి భద్రతలు అంశంపై చర్చను గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస్ రావు ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేశారని విమర్శించారు. సామాన్య ప్రజల ప్రాథమిక హక్కులను హరించారని మండిపడ్డారు.



2లో..



2లో..

కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు బిజెపి ఫోబియా పట్టుకుందని విమర్శలు

## దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర కీలకం

రూ.30 వేల కోట్లతో రోడ్ల నిర్మాణానికి కేంద్రం ఆమోదం

రాష్ట్రంలో రూ. 550 కోట్లతో నూతన రహదారుల నిర్మాణం

రూ.860 కోట్లతో 422 కి.మి. రోడ్లను రాష్టానిక్రి మంజూరు

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో రహదారులపై చర్చ

మీడియా సమావేశంలో వెల్లడించిన కిషన్ రెడ్డి

## స్థానిక ఎన్నికలపై బిఆర్ఎస్ అప్రమత్తం



హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా జరిగే అవకాశం ఉందన్న సమాచారంతో బిఆర్ఎస్ అప్రమత్తం అయ్యింది. పార్టీ శ్రేణులను,కార్యకర్తలను అలర్ట్ చేసింది. ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సూచించారు. పార్టీ నేతలతో కేటీఆర్, హరీశ్‌రావు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో సన్నాహక సమావేశాలు ఏర్పాటు-చేయాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లను ఆదేశించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. అందరితో మమేకమై ఉండే గెలుపు గుర్రాలకు పోటీకి అవకాశం కల్పించేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని.. ప్రజలు భారత రాష్ట్ర సమితి, కేసీఆర్ వైపు ఎదురు చూస్తున్నారన్నారు.

## తప్పు చేయను.. తప్పులు చేసేవారిని వదలను

రాజకీయ ముసుగులో నేరాలు సహించేది లేదు

గత ప్రభుత్వ హయాంలో అందరూ బాధితులే

తనతో సహా అందరిపైనా రకరకాల కేసులతో వేధింపులు

వైకాపా అరాచకానికి పరాకాష్టగా నాటి పాలన

సింగపూర్ వారిని కూడా బెదిరించిన ఘనులు

రాష్ట్రం నుంచి పరిశ్రమను తరలించిన గల్లా జయదేవ్

రాష్ట్రంలో శాంతిభద్రతల రక్షణకు పెద్దపీట డ్రోన్లు, సిసి కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ ఆడపిల్లల జోలికి వస్తే అదే చివరి రోజు కావాలి అసెంబ్లీలో శాంతిభద్రతలపై చర్చలో సిఎం చంద్రబాబు



2లో..

## అల్పపీడన ప్రభావంతో మళ్లీ వర్షాలు

రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు

హైదరాబాద్ వాతావరణకేంద్రం హెచ్చరిక

ములుగు జిల్లాలో ఎడతెరిపి లేకుండా వాన

26వ తేదీ వరకు పశ్చిమ-మధ్య బంగాళాఖాతం, దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర తీర ప్రాంతాల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది.27వ తేదీ నాటికి తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం

# దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర కీలకం

న్యూఢిల్లీ: దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర చాలా కీలకమని బీజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో కూడా అభివృద్ధికి సరైన అడుగులు పడుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..వివిధ రాష్ట్రాలతో తెలంగాణకు జాతీయ రహదారులు అనుసంధానం అయ్యాయని, జాతీయ రహదారుల నిర్మాణం వల్ల దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు తగ్గాయని తెలియజేశారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమై తెలంగాణ రహదారులపై చర్చించానని, రాష్ట్రంలో రూ. 550 కోట్లతో నూతన రహదారులకు నిర్మాణం చేపట్టాం అని పేర్కొన్నారు. రూ.860 కోట్లతో 422 కి.మీ. రోడ్లను రాష్ట్రానికి మంజూరు చేశామని, రూ.30 వేల కోట్లకు పైగా నూతన జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపిందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధిగా.. తెలంగాణ రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు రావాలని, ప్రజలకు మేలు జరగాలని కోరుకునే వ్యక్తుల్లో ముందువరుసలో నేనుంటాను.. మా మంత్రిత్వ శాఖలో.. తెలంగాణ ప్రాజెక్టులకోసం స్పెషల్ సెల్ ఏర్పాటు చేసుకుని.. అన్నిరకాల అభివృద్ధి పనులను మానిటర్ చేస్తున్నాను.. మా పార్టీ తెలంగాణ అభివృద్ధికి చిత్త శుద్ధితో పనిచేస్తుంది.. రీజినల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ మెట్రో విషయంలో.. అందరికంటే ముందే మేం ప్రొయాక్టివ్ గా వ్యవహరించామని తెలిపారు. ట్రిపుల్ ఆర్ కు ముందుగానే కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది.. మెట్రో విషయంలో.. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలి.. ఆర్థిక సంస్థలు రుణాలు ఇస్తున్నప్పుడు.. చాలా విషయాలపై స్పష్టత కావాలని అడుగుతారు.. మెట్రో విషయంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని కలిసినపుడు.. వారు చాలా స్పష్టంగా చెప్పారు.. ఇప్పుడు మెట్రో రైల్ నిర్వహిస్తున్న ఎల్ అండ్ టి కొత్తగా



నిర్మాణం చేపట్టనున్న కంపెనీ మధ్య ఏమైనా ఒప్పందం జరిగిందా అని ప్రశ్నించారు.. హైదరాబాద్ మెట్రో ఇప్పటికే నష్టాల్లో నడుస్తోంది.. ఇది రాష్ట్ర ప్రభుత్వంలోని అంశం. అది రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారం. దీన్ని వారే తేల్చుకోవాలి.. మెట్రో అంశానికి అన్నిరకాలుగా మా సహకారం ఉంటుందని కిషన్ రెడ్డి తెలిపారు. కాళేశ్వరం పై సీబీఐ ప్రతిపాదనలు అందాయని పరిశీలనలో ఉందని తెలిపారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు బీజేపీ ఫోబియా పట్టుకుంది... రెండు పార్టీలు అర్థం పర్థం లేకుండా, ఆధారాల్లేకుండా.. మాట్లాడుతున్నారు. మీరు మాకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా.. మేం ఇండిపెండెంట్ గా ముందుకెళ్తాం.. ఈ రెండు పార్టీలకు ప్రత్యామ్నాయంగా.. బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చే దిశగా పనిచేస్తున్నాం.. బీసీ రిజర్వేషన్ పెరగాలని అసెంబ్లీలో మద్దతిచ్చాం.. ఇది కేంద్ర ప్రభుత్వం పరిధిలోని అంశం కాదు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా.. 42శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఇదే సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీపై ప్రతి ఒక్కరూ ఆరోపణలు చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీల నేతలు విచిత్రమైన మానసిక వ్యాధితో బాధపడుతున్నారని అన్నారు. వాళ్లకు బిజెపి ఫోబియా పట్టుకుందన్నారు. చిల్లర మాటలు, అవగాహన లేకుండా, ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నారని తెలిపారు. బిజెపికి తెలంగాణలో ఎవరితో కలవాల్సిన అవసరం లేదన్నారు. కెసిఆర్, కేటీఆర్, బిఆర్ఎస్, కాంగ్రెస్‌లతో బిజెపి ఎప్పుడు కలవదని స్పష్టం చేశారు. కలిసి కాపురం చేసింది మీరు.. ఎన్నికల్లో పొత్తులు పెట్టుకుంది మీరు.. మంత్రి పదవులు పంచుకుంది మీరు.. బిజెపికి ఎటువంటి అవసరం లేదని ఫైర్ అయ్యారు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా స్వతంత్రంగా పోటీ చేస్తాం.. బిఆర్ఎస్, కాంగ్రెస్కు ప్రత్యామ్నాయంగా అధికారంలోకి వచ్చేందుకే మా ప్రయత్నం చేస్తామని కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వ్యవహారశైలి సమంజసంగా లేదు. జెన్ జీ విషయంలో కేటీఆర్ వ్యాఖ్యలు దేశద్రోహ వ్యాఖ్యలు.. నేపాల్ లో జరిగినట్లుగా.. పీఎం ఇంటిపైనా, మంత్రుల ఇంటిపైనా.. న్యాయస్థానాలపైనా దాడులు జరిగినట్లుగా.. ఇక్కడ జరగాలని కేటీఆర్ భావిస్తున్నారా? బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఇక్కడ అమలవుతోంది.. దేశంలో సమర్థవంతమైన నాయకత్వం ఉంది. అభివృద్ధి వేగవంతంగా సాగుతోంది. ప్రపంచ దేశాలతో పోలిస్తే.. మనం వేగంగా పురోగతి సాధిస్తున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో.. కొందరు దివాళాకోరు మాటలు మాట్లాడడం సరికాదు. ప్రజలు ఇలాంటి వ్యాఖ్యలను ఖండించాలని సంచలన వ్యాఖ్యలు చేశారు.

# అల్పపీడన ప్రభావంతో మళ్లీ వర్షాలు

హైదరాబాద్:తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈశాన్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతుందని.. దానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సగటున సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల వరకు విస్తరించిందని ఉందని పేర్కొంది. రాగల 24గంటల్లో పశ్చిమ-వాయువ్య దిశగా వాయువ్య బంగాళాఖాతం వైపు కదిలే అవకాశం ఉందని తెలిపింది. తూర్పు-మధ్య దానికి ఆనుకొని ఉన్న ఉత్తర బంగాళాఖాతం మీదుగా మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. 26వ తేదీ వరకు పశ్చిమ-మధ్య బంగాళాఖాతం, దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర తీర ప్రాంతాల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది.27వ తేదీ నాటికి తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. ఏపీ, తెలంగాణ మీదుగా సముద్రమట్టానికి ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు పడే

సూచనలున్నాయని వివరించింది. శుక్రవారం నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నారాయణపేట, నారాయణపేట జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. అలాగే, శని-ఆదివారాల్లోనూ పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఇదిలావుంటే ములుగు జిల్లాల్లో వర్షం దంచి కొట్టింది. గురువారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా వాన పడుతున్నది. జిల్లాలోని వెంకటాపురం, వాజేడు, మంగపేట, ఏటూరు నాగారం, తాడ్వాయి, ములుగు, గోవిందరావుపేట, మల్లంపల్లి మండలాల్లో ఆగకుండా వాన కురిసింది. దీంతో వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నారు. లోతట్టు-ప్రాంతాలు జలమయ మయ్యాయి. పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తారు వానలు పడుతాయని తెలిపింది. 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతుందని పేర్కొంది. శుక్రవారం ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఇక శనివారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- తెలిపింది. నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.

# తప్ప చేయను..తప్పులు చేసేవారిని వదలను



అమరావతి: తను ఎలాంటి తప్పు చేయనని, తప్పు చేసే వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని సిఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. రాజకీయ ముసుగులో తప్పులు చేస్తూ నేరాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షిస్తామన్నారు. ఆడపిల్లల జోలికి వస్తే అదే చివరి రోజు అవుతుందని హెచ్చరించారు. డ్రోన్లు, సిసి కెమెరాలతో రాష్ట్రం మొత్తం డేగకన్నుతో పరిశీలిస్తున్నామని, ఎవరు కూడా తప్పులు చేసి ఇక తప్పించుకోలేరని అన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభలో శాంతి భద్రతల అంశంపై స్వల్ప కాలిక చర్చలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. శాంతిభద్రతలు- సామాజిక మాధ్యమాల అంశంపై సీఎం ప్రసంగించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్యం గురించి పోరాడిన వారందరిపైనా కేసులు పెట్టారని తెలిపారు. స్పీకర్ అయ్యన్న పాత్రుడుపైనా అత్యాచారయత్నం కేసులు పెట్టారన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి, స్పీకర్, డిప్యూటీ- స్పీకర్, మంత్రులు, ఎమ్మెల్యేలు అందరూ గత పాలకులు పెట్టిన అక్రమకేసుల బాధితులే అని చంద్రబాబు చెప్పుకొచ్చారు. తనపై 17 కేసులు పెట్టి వేధించారని.. ఇది అరాచకానికి పరాకాష్ట అంటూ మండపడ్డారు. యువగళం పాదయాత్ర ద్వారా మంత్రి లోకేష్ ప్రజలను కలిస్తే కేసులు పెట్టారని.. 'అంగళు ల్లో గత పాలకులు నాపై దాడి చేసి తిరిగి నాపైనే కేసులు పెట్టారని గుర్తుచేశారు. ప్రజలతో మాట్లాడేందుకు సమావేశం ఏర్పాటు చేసుకుంటే కరెంటు- తొలగించి వేధించారని మండిపడ్డారు. ఇప్పుడు మంత్రులుగా ఉన్న అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, బీసీ జనార్ధన్ రెడ్డి, సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర, జేసీ ప్రభాకర్ రెడ్డి, పులివర్తి నాని, నిమ్మల రామానాయుడు, దేవినేని ఉమ, బీటెక్ రవి, కూన రవి ఇలా నేతలందరిపై కేసులు పెట్టారని తెలిపారు . గత ప్రభుత్వ హయాంలో అందరిపైనా కేసులు, వేధింపులే అని అన్నారు. రఘురామకృష్ణంరాజును అరెస్టు చేసినప్పుడు తమకు నిద్ర లేకుండా పోయిందని అప్పటి దారుణాలను సీఎం వివరించారు. అమరావతి రైతులు రాజధాని కోసం పోరాడుతుంటే.. స్నానాలు చేసే బాత్ రూమ్‌లపై డ్రోన్లు ఎగరేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పాదయాత్రలోనూ అడుగడుగునా అడ్డంకులు కల్పించారన్నారు. వీళ్ల అరాచకాలు భరించలేక పారిశ్రామిక వేత్తలు కూడా రాష్ట్రం నుంచి పారిపోయారని తెలిపారు. అప్పటి గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ తన పరిశ్రమను పొరుగు రాష్ట్రానికి తీసుకెళ్లిపోయారని.. రాజకీయాల నుంచి కూడా తప్పుకున్నారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

సింగపూర్ ప్రభుత్వం ప్రపంచంలోనే అంత్యంత గౌరవప్రదమైనదన్నారు. చివరకు ట్రంప్, కిమ్‌కు చర్చలు సింగపూర్‌లో పెట్టారని తెలిపారు. సింగపూర్‌లో నైట్ క్లీనింగ్ చూసి హైదరాబాద్‌లో ప్రవేశపెట్టినట్లు- గుర్తుచేశారు. 2014 ఎన్నికల్లో రాజధానిని కడతామని చెప్పామని.. సింగపూర్‌కు సమానంగా కడతామని తెలిపారు. అక్కడి ప్రభుత్వం మాస్టర్ ఎ÷-లాన్‌ను ఫ్రీగా చేసి ఇచ్చిందని.. అలాంటి వాళ్లను వీళ్లు భయపెట్టా

రంటూ వైసీపీపై సీఎం చంద్రబాబు నాయుడు విరుచుకుపడ్డారు. సామాజిక మాధ్యమాల్లో ఫేక్ ప్రచారాలు, ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత పాలకుల హయాంలో పోలీసు వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిందని..కూటమి అధికారంలోకి వచ్చిన సమయం నుంచి ఒక్కో వ్యవస్థనూ సరిదిద్దుకుంటూ వస్తున్నామన్నారు. నేరస్థులకు అండగా ఉండే రాజకీయ నేతలను తాను ఇంతవరకూ చూడలేదని.. రాజకీయ ముసుగులో ఉన్న నేరస్తులను బయటపెట్టాలని... వారి ముసుగు తీస్తే ప్రజలే అర్థం చేసుకుంటారని తెలిపారు. వాహనాలకు సంబంధించి నిబంధనల ఉల్లంఘనలపై కఠినంగానే ఉంటామని తేల్చిచెప్పారు. ప్రస్తుతం టెక్నాలజీ ఫ్రాడ్స్, సైబర్ క్రైమ్స్ పెరుగుతున్నాయని.. నిద్ర లేచినప్పటి నుంచి నిద్ర పోయే వరకూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పేటియం బ్యాచ్‌లు పెద్ద ఎత్తున ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తున్నారని... అది ఫేక్ అని మనమే చెప్పుకునే పరిస్థితులు ఉన్నాయన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా.. ఇప్పుడు మరోలా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. వివేకా హత్య కేసు ఘటన జరిగినప్పుడు క్రైమ్ సీన్‌లో శంకరయ్య ఉన్నారని.. వివేకా హత్య కేసులో ముఖ్యమంత్రిగా తననూ ఏమార్చారన్నారు. గుండెపోటు కాదు గొడ్డలి పోటు అని తేలిందని... అక్కడున్న రక్తాన్ని శుభ్రం చేశారని తెలిపారు. ఏమీ తెలియని వారిలా అమాయకంగా వచ్చి స్టేట్ మెంట్ ఇచ్చారని.. ఫేక్ రాజకీయాలకు ఇది ప్రత్యక్ష ఉదాహరణ అని సీఎం చెప్పుకొచ్చారు. రాజకీయ పరంగా చాలా మందిని ఎదుర్కొన్న తాను ఇప్పుడు నేరస్తుల్ని ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. శంకరయ్య ఒక సీఎంకు నోటీసులు పంపించటం అంటే ఎంత ధైర్యం చేసి ఉండాలి. నేరం జరిగినప్పుడు సీన్ ఆఫ్ అఫెన్సులో సీఐగా విధులు నిర్వహించి నేరం జరిగిన ప్రాంతాన్ని రక్షించాలి. క్రిమినల్స్‌తో కలిసి పోయి ముఖ్యమంత్రికే నోటీసు పంపించే స్థాయికి శంకరయ్య చేరుకున్నారు. పొగాకు రైతుల్ని పరామర్శించడానికి వెళ్లి సినిమా డైలాగులు చెప్తారా?' అంటూ ముఖ్యమంత్రి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇకపోతే మహిళలపై రాష్ట్రంలో నేరాలు తగ్గాయి. గతంతో పోల్చుకుంటే 4.84 శాతం మేర మహిళలపై నేరాలు తగ్గాయి. వరకట్న మరణాలు 43 శాతం తగ్గాయి. మహిళా హత్యలు 15 తగ్గాయి. మహిళా ఆత్మహత్యలు 59 శాతం తగ్గాయి. మహిళలపై సైబర్ వేధింపులు 17 శాతం తగ్గాయి. వరకట్న వేధింపులు 25 శాతం తగ్గాయి. మహిళలపై నేరాలకు పాల్పడ్డ వారిలో 343 మందికి శిక్షలు పడ్డాయి. మహిళలను కించపరిచేలా పోస్టింగ్‌లు పెట్టి అవమానిస్తారా? ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి చివరి రోజు అవుతుందని హెచ్చరిస్తున్నాం. మహిళలపై నేరం జరిగితే కేవలం 8-10 నిముషాల్లోపే ఘటనా స్థలికి చేరుకునేలా చర్యలు చేపట్టాం. శక్తి టీమ్‌లను ఏర్పాటు- చేసి మహిళల రక్షణ పట్ల చర్యలు చేపడుతున్నాం. సెక్సువల్ అఫెండర్లపైనా రౌడీషీట్లను ఓపెన్ చేస్తాం, ఆన్ లైన్‌లోనూ ఫోటోలు పెట్టి ఎక్స్ పోజ్ చేస్తాం' అని వార్నింగ్ ఇచ్చారు.సింగయ్యను కారు కింద తొక్కించేసి తిరిగి బురదజల్లే ప్రయత్నం చేశారని ఫైర్ అయ్యారు సీఎం. కనీసం మానవత్వం లేకుండా పొదల్లోకి విసిరేసి

వెళ్లిపోయారన్నారు. తిరిగి మృతుడి భార్యతో అసత్యాలు చెప్పించారని.. తన భర్త జగన్ కారు కింద చనిపోలేదని, పోలీసులు అంబులెన్సులో తీసుకెళ్లి చంపేశారని చెప్పించారన్నారు. మామిడి రైతులను పరామర్శించడానికి వెళ్లి రోడ్డుపై మామిడికాయలు ట్రాక్టర్లతో తొక్కించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ లేదని స్పష్టంగా చెబుతున్నామన్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్‌కు అనుగుణంగా ఏపీ ముందుకు వెళ్లాలని.. అగ్రస్థాయి రాష్ట్రంగా ఏపీ ఉండాలని ఆకాంక్షించారు. గత పాలకులు టీడీపీ కార్యాలయంపై కూడా దాడి చేశారని.. దీనిపై అప్పటి గవర్నర్‌కు, కేంద్ర హోంమంత్రికి ఫిర్యాదు చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

# ముగ్గు బాలికలపై అత్యాచారం



హైదరాబాద్: అసలు పరిచయమే లేని ముగ్గురు బాలికలను ప్రేమిస్తున్నామని మాయమాటలు చెప్పి.. వారిపై అత్యాచారానికి పాల్పడ్డారు ముగ్గురు యువకులు. బాలికలను హైదరాబాద్ నగరం నుంచి యాదగిరి గుట్టకు తీసుకెళ్లి అక్కడ ఓ లాడ్జ్‌లో అత్యాచారం చేశారు. హైదరాబాద్ అల్వాల్ చెందిన ముగ్గురు బాలికలను విహార యాత్ర పేరుతో యాదగిరిగుట్టకు తీసుకెళ్లి వాళ్లపై ముగ్గురు యువకులు అత్యాచారం చేశారు. ముగ్గురిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... 20న పాఠశాలలో బతుకమ్మ వేడుకలు ఉన్నాయని తల్లిదండ్రులకు తొమ్మిదో తరగతి చదువుతున్న ముగ్గురు బాలికలు చెప్పి బయటకు వెళ్లారు. తార్నాకకు చెందిన గండికోట మధు(19) జిహెచ్‌ఎంసిలో ఒప్పంద కార్మికుడుగా పని చేస్తున్నాడు. ముగ్గురు బాలికలతో మధుకు పరిచయం ఉండడంతో మాయమాటలు చెప్పి హోటల్‌కు తీసుకెళ్లి తన స్నేహితుడు అరవింద్(22), ఈసం నీరజ్(21)లను పరిచయం చేసిన అందరూ కలిసి భోజనం చేశారు. విహారయాత్రకు యాదగిరిగుట్టకు వెళ్దామని వారిని తీసుకెళ్లారు. అక్కడి వెళ్లిన తరువాత మూడు వేర్వేరు రూమ్‌లు బుక్ చేసి వారిపై అత్యాచారం చేశారు. అనంతరం తార్నాకలో వారిని వదిలిపెట్టి వెళ్లిపోయారు. తమపై అత్యాచారం జరిగిన విషయం బాలికలు తల్లిదండ్రులకు చెప్పడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో వారు ఫిర్యాదు చేశారు. పోలీసులు పోక్సో యాక్టు కింద కేసు నమోదు చేసి ముగ్గురితో పాటు రూమ్ అద్దెకు ఇచ్చిన సోమేశ్‌ను కూడా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇక మరికొన్ని వివరాల ప్రకారం... అల్వాల్ ప్రాంతానికి చెందిన ముగ్గురు బాలికలు బతుకమ్మ ఆడటానికని తమ నివాసాల్లోంచి బయల్దేరారు. 9వ తరగతి చదువుతున్న ఈ ముగ్గురు బాలికలు కూడా ఉస్మానియా యూనివర్సిటీ పరిసర ప్రాంతాల్లోకి వచ్చారు. అక్కడున్న ఓ యువకుడు వారిపై కన్నేశాడు. వారి దగ్గరికి వెళ్లి మాట కలిపాడు. తియ్యని మాటలు మాట్లాడుతూ.. ప్రేమిస్తున్నట్లు- చెప్పాడు. ఆ లోపు మరో ఇద్దరు స్నేహితులను పిలిపించాడు. మాటల్లో పెట్టి ముగ్గురి బాలికలను యాదగిరి గుట్టకు తీసుకెళ్లారు. అక్కడ ఓ లాడ్జిలోకి తీసుకెళ్లి మైనర్లపై యువకులు అత్యాచారానికి పాల్పడ్డారు. తిరిగి వారిని హైదరాబాద్ నగరంలో వదిలిపెట్టారు. ఇంటికి చేరుకున్న బాలికలను ఎక్కడికెళ్లారని వారి తల్లిదండ్రులు నిలదీయడంతో జరిగిన ఘోరాన్ని చెప్పారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు బాలికలకు కౌన్సిలింగ్ చేసి, అత్యాచారం జరిగినట్టు- పోలీసులు నిర్ధారించారు. అఘాయిత్యానికి పాల్పడిన నిందితులను అదుపులోకి తీసుకుని, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నిందితులను జీహెచ్‌ఎంసీ కాంట్రాక్ట్ ఉద్యోగి మధు(19), షాపింగ్ మాల్లో పనిచేసే వంశీ(22), పెట్రోల్ బంకులో పనిచేసే నీరజ్(21) గా పోలీసులు గుర్తించారు.

# బాధ్యతారహితంగా జగన్ వ్యవహారం


అమరావతి:వైకాపా నేత జగన్.. ప్రజల పట్ల బాధ్యత లేకుండా వ్యవహరిస్తూ ప్రతిపక్ష హోదా అడుగుతున్నారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల అంశంపై చర్చ సందర్భంగా స్పీకర్ మాట్లాడారు. వైకాపా నేతలు ఇటీవల చేస్తున్న 'రప్పా రప్పా' డైలాగులపై ఆగ్రహం వెలిబుచ్చారు. ఎన్టీఆర్ హయాం నుంచి తాము రాజకీయాల్లో ఉన్నామని.. గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి లేదని స్పీకర్ అన్నారు. వైకాపా సభ్యులు సభకు రాకుండానే ప్రశ్నలు పంపించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలో గౌతు లచ్చన్న పార్టీ తరఫున 64 మంది ఎన్నికైతే ప్రతిపక్ష హోదా ఇచ్చారని.. అయితే సభ్యులు కొందరు పార్టీ మారిన నేపథ్యంలో ఆయన ప్రతిపక్ష హోదాను స్వయంగా వదులుకున్నారని గుర్తు చేశారు. జగన్ మాత్రం సంఖ్యాబలం లేకున్నా ప్రతిపక్ష హోదా అడగటమేంటని ప్రశ్నించారు. 'సభాపతిగా నేను ఈ కుర్చీలో కుర్చున్నా నాకు కూడా కొంత ఆవేదన కలుగుతోంది. ప్రెస్ మీట్, సోషల్ మీడియాలో రోజు చూస్తున్నాం వారు మాట్లాడే తీరు. మళ్లీ మేమే వస్తాం మీ అంతుచూస్తాం, పీకలు కోస్తాం... రప్పా రప్పా అంటూ సినిమా డైలాగులు. ఎన్టీఆర్ పార్టీలోనే మేము కూడా ఓడిపోలేదా.... ఓడిపోతే రప్పా రప్పా నా.... ఇందిరాగాంధీ వంటి మహనాయకురాలు ఓడిపోలేదా. మీలా మాట్లాడలేను ఆవేశం వస్తుంది.. అయితే కంట్రోల్ చేసుకోవాల్సి వస్తుంది' అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు వస్తాయని.. అయితే ప్రతిపక్షంగా ప్రభుత్వ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లడంలో లోటుపాట్లు- ఉంటే అసెంబ్లీకి వచ్చి చెప్పాలని సూచించారు.

# ఉద్యోగుల సమస్యలపై మండలిలో వాడీవేడీ చర్చ

అమరావతి:పీఆర్సీ పునర్నిర్మాణం, బకాయిల చెల్లింపు అంశాలపై ఏపీ శాసనమండలిలో వాడీవేడిగా చర్చ సాగింది. వైకాపా ఎమ్మెల్సీల ప్రశ్నలకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సమాధానమిచ్చారు. ఉద్యోగులు దాచుకున్న జీపీఎఫ్ సొమ్మునూ వైకాపా ప్రభుత్వం దారి మళ్లించిందని ఆరోపించారు. ఉద్యోగులకు గత ప్రభుత్వం పెట్టిన బకాయిల చెల్లింపునకు దశలవారీగా చర్యలు తీసుకుంటున్నట్లు- తెలిపారు. ఈ క్రమంలో ఉద్యోగుల సమస్యలపై మంత్రి పయ్యావుల కేశవ్ ఇచ్చిన సమాధానంపై విపక్ష నేత బొత్స సత్యనారాయణ అసంతృప్తి వ్యక్తం చేశారు. కూటమి మోసపూరితమైన మాటలు నమ్మి ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఓటు వేశారంటూ వ్యాఖ్యలు చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఉద్యోగులను , ప్రజలను కూటమి ప్రభుత్వం విస్మరించిందన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఉద్యోగుల ఆవేదనకు మద్దతు తెలుపుతూ సభ నుంచి వాకౌట్ చేస్తున్నామంటూ బొత్స సత్యనారాయణ సభ నుంచి వెళ్లిపోయారు. అంతకుముందు మంత్రి పయ్యావుల ఉద్యోగుల సమస్యలపై మాట్లాడుతూ గత ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల గత సర్కార్ దుర్మార్గంగా వ్యవహరించిందన్నారు. ఉద్యోగుల జీపీఎఫ్‌ను వివిధ అవసరాలకు వాడుకుని... ఇప్పుడు ఉద్యోగుల విషయంలో మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లు- ఉందని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం ఉద్యోగులకు రివర్స్ పీఆర్సీ ఇచ్చిందన్నారు.ఐఆర్ కంటే తక్కువగా 23 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చి అన్యాయం చేశారని.. కరోనా పేరు చెబుతూ ఉద్యోగుల ఫిట్‌మెంట్‌ను వైసీపీ సర్కార్ తగ్గించిందని విమర్శించారు.

ఉద్యోగుల పట్ల కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని స్పష్టం చేశారు. ఉద్యోగులకు గత ప్రభుత్వం పెట్టిన బకాయిల చెల్లింపునకు దశలవారీగా చర్యలు తీసుకుంటు-న్నామన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం విషయంలో కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు. ఉద్యోగుల వేతనాల పెంపు కోసం పీఆర్సీ కమిషన్ నియామకంపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు.

# శ్రీశైలం,సాగర్‌లకు పెరుగుతున్న పర్యాటకులు



నాగార్జునసాగర్: నాగార్జునసాగర్‌కు ఇన్‌ఫ్లో కొనసాగుతుండగా ప్రాజెక్టు నిండుకుండలా దర్శనిమిస్తోంది. చాలాకాలం తరవాత మళ్లీ జలకళ సంతరించడంతో పర్యాటకుల రాక పెరిగింది. పూర్తిస్థాయి నీటిమట్టం చేరుకోవడంతో జలకళ సంతరించుకుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులలు కాగా 587 అడుగుల వద్ద నిలకడగా ఉండేలా చూస్తున్నారు. దీంతో నిండుకుండ ను తలపిస్తోంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు దాదాపు పూర్తిస్థాయిలో నిండడంతో తిలకించేందుకు పర్యాటకులు పోటెత్తుతున్నారు. శ్రీశైలం జలాశయం కూడా నిండుకుండలా మారింది. ఎగువన వర్షాలతో మరింతగా వరదవచ్చి చేరుతోంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు, ఉద్యోగులు, విదేశీయులు నందికొండకు తరలిరావడంతో లాంచీ స్టేషన్, బుద్ధవనం, నాగార్జునకొండ పరిసర ప్రాంతాలు పర్యాటకులతో కిటకిట లాడాయి. చాలా మంది పర్యాటకులు నాగార్జునకొండకు వెళ్లేందుకు ఆసక్తి కనబర్చగా అందుకు అనుగుణంగా తెలంగాణ టూరిజంశాఖ లాంచీలను నడిపించింది. నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం గరిష్ట స్థాయికి చేరుకోవడం, ఉభయ రాష్ట్రాల తెలుగు ప్రజలకు ప్రయోజనం చేకూరనుంది. కృష్ణా పరివాహక ప్రాజెక్టులు అన్ని నిండుకుండలా మారి జలకళను సంతరించుకున్నాయి. నాగార్జునసాగర్ రిజర్వాయర్ గరిష్ట స్థాయికి చేరినందున ఆయకట్టు రైతులకు రెండు పంటలకు నీరందించే అవకాశం ఉంది. సాగర్ నిండడంతో రిజర్వాయర్ పరిధిలో మత్స్యకార్మిక కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. రిజర్వాయర్‌లోకి సమృద్ధిగా వచ్చి చేరిన కృష్ణమ్మ చూసి సంబుర పడుతున్నారు. సాగర్ లోతట్టు ప్రాంతాల్లో ఇతర ప్రాంతాల నుంచి వలసవచ్చి ఇక్కడ స్థిర నివాసం ఏర్పర్చుకున్న గంగపుత్రులతో పాటు, చేపల వృత్తే జీవనాధారంగా మత్స్యకారులు ఉత్సాహంగా చేపల వేటకు ఉపక్రమిస్తున్నారు. ఇరవైకి పైగా మర బోట్లు, పుట్టీలు ఉండగా వాటిల్లో చేపల వేటకు వెళ్తారు. కుటుంబ సభ్యులంతా ఇదే వృత్తిపై ఆధారపడి నిత్యం రూ.వేలల్లో ఆదాయం పొందుతారు. వేటాడిన చేపలు కేరళ, కోల్‌కత్తా తదితర ప్రాంతాలకు ఎగుమతి అవుతాయి. లోతట్టు ప్రాంతం వెంట జీవనం సాగిస్తున్న గిరిజనం సైతం చాలావరకు చేపల వేటను వృత్తిగా చేసుకుని బతుకుదెరువును సాగిస్తున్నది. ప్రభుత్వం వీరికి కూడా లైసెన్స్‌లు జారీచేసి ప్రభుత్వం పరంగా చేయూతనిస్తోంది. సాగర్ నిండటంతో గిరిజనులకు సైతం ఉపాధి మెండుగా కలుగుతున్నది. కృష్ణా నదిలో మత్స్యకారులు ఏడాదిలో 300 రోజులపాటు చేపల వేటను కొనసాగిస్తారు. గతకొంతకాలం చేపలవేటకు దూరమైన మత్స్యకారులు రిజర్వాయర్‌లోకి భారీగా వచ్చిన నీటితో తిరిగి చేపల వేటకు సన్నద్ధం అవుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం గతేడాది రిజర్వాయర్‌లోకి భారీగా చేప పిల్లలను వదలడం.. అవి పెరిగి పెద్దవ్వడంతో పుష్కలంగా ఆదాయం వస్తుందని వారు చెబుతున్నారు.

# బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

న్యూఢిలీ: బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో నూకలు చెల్లాయని, ఆ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలవడం తథ్యమని ఆశాభావం వ్యక్తంచేశారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణను వంతులవారీగా పంచుకున్నారని.. ఇప్పుడు వాటాల దగ్గర తేడా రావడంతో కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

జూబ్లీహిల్స్‌లో ఒక్క సామాజికవర్గానికే కాకుండా అందరికీ సంక్షేమం, అభివృద్ధి అమలు చేస్తున్నామని తెలిపారు. జూబ్లీహిల్స్ ఎన్నికపై సర్వేలు చేస్తున్నామని.. సర్వేలో ఎవరూ ముందుంటే వారికే సీటు ఇస్తామని క్లారిటీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో గెలిచే వారికి సీటు ఇస్తామని స్పష్టం చేశారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతగానో అభివృద్ధి చేశామని చెప్పుకొచ్చారు. గురువారం ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ చేశారు మహేష్ కుమార్ గౌడ్. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో చాలామంది రేసులో ఉన్నారని చెప్పుకొచ్చారు. సీఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్, నవీన్ యాదవ్ , బొంతు రామ్మోహన్‌లతో సహ పలువురు జూబ్లీహిల్స్ టికెట్ అడుగుతున్నారని గుర్తుచేశారు. స్థానికులకు జూబ్లీహిల్స్ టికెట్ ఇవ్వాలనే డిమాండ్ ఉందని తెలిపారు. మంత్రుల కమిటీ, సర్వే ఫలితాల ఆధారంగా నిర్ణయాలు ఉంటాయని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ కూడా కాంగ్రెస్ ఖాతాలోకే వస్తోందని చెప్పుకొచ్చారు. గతంలో కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందని గుర్తుచేశారు. గాంధీ భవన్‌లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం చాలా బాగా జరుగుతోందని చెప్పుకొచ్చారు. గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అధ్యక్షతన తెలంగాణ డీసీసీల అంశంపై సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. రాహుల్ గాంధీ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ఏఐసీసీ కొత్తగా ఎంపిక చేసిన 22 మంది అబ్జర్వర్లు హాజరవుతారని తెలిపారు. అక్టోబర్ 4వ తేదీన 22 మంది అబ్జర్వర్లు తెలంగాణలో పర్యటిస్తారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. హైడ్రాతో సామాన్యుడికి ఇబ్బంది లేదు. కబ్జా చేసిన వారికే హైడ్రాతో ఇబ్బందులు. ప్రభుత్వ భూమి పోకుండా ఉండేలా హైడ్రా పని చేస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి ఇల్లు హైడ్రా కూలగొట్టడానికి వెళ్లింది, కానీ కోర్టు ఆర్డర్ స్థానికులు తీసుకొచ్చారు.



# పరగడుపున ఈ జ్యూస్ తాగితే ఈజీగా బరువు తగ్గుతారు..





బరువు తగ్గే విషయంలో చాలా మంది కొన్ని తప్పులు చేస్తుంటారు. సరిగ్గా తినకపోవడం, తక్కువగా తినడం ఇలా చేస్తుంటారు. దీని వల్ల హెల్త్ పాడైపోతుంది. దీని బదులు తింటూనే బరువు తగ్గండి. అందుకోసం విటమిన్స్, మినరల్స్ ఎక్కువగా ఉండి కేలరీలు తక్కువగా ఉండే ఫుడ్‌ని ఎంచుకోండి. అందులో పండ్లు కూడా ముఖ్యమే. వీటితో జ్యూస్ చేసుకుని తాగితే బరువు తగ్గుతారు. అందులో ద్రాక్షరసం కూడా ఒకటి. మరి ఈ జ్యూస్‌ని ఎలా చేయాలి. ఎలా వర్క్ అవుతుందో పూర్తిగా తెలుసుకుందాం.

కావాల్సిన పదార్థాలు.. ద్రాక్ష : అరకప్పు, ఉప్పు : పావు చెంచా, పసుపు : కొద్దిగా అల్లం : చిన్న ముక్క, నిమ్మకాయ : 1, పుదీనా : 15 ఆకులు.

తయారీ విధానం.. ముందుగా ద్రాక్ష పళ్ళని కడగాలి. వీటిపై చాలా కెమికల్స్ ఉంటాయి కాబట్టి, నీటితో బదులు ఓ గిన్నెలో నీరు పోసి పసుపు, ఉప్పు వేసి ద్రాక్ష పళ్ళని పదినిమిషాలు నానబెట్టాలి. తర్వాత వాటిని బాగా కడిగి మిక్సీజార్‌లో వేసి పుదీనా, నిమ్మరసం, అల్లం తురుము, కొద్దిగా ఉప్పు వేసి బాగా గ్రైండ్ చేసి వడకట్టాలి.

ఆ తర్వాత పులుపుని బట్టి కావాల్సినంత నీటిని కలపాలి. దీనికి చక్కెర, తేనె కలపకూడదు. ప్రతిరోజూ కూడా ఖాళీ కడుపుతోనే ఈ డ్రింక్ తాగితే త్వరగా బరువు తగ్గుతారు. బాడీలోని ట్యాక్సిన్స్, వ్యర్థాలను తొలగించి డీటాక్స్ చేయడంలో, బాడీలోని అనవసరమైన కొవ్వు పేరుకుకపోకుండా చేయడంలో ఈ జ్యూస్ హెల్ప్ చేస్తుంది.

ద్రాక్షలోని పోషకాలు.. ద్రాక్షలో చక్కెర ఉంటుంది 100 గ్రాముల ద్రాక్షలో కేవలం 6 గ్రాముల చక్కెర ఉంటుంది. కేలరీలు మాత్రం చాలా తక్కువ. 100 గ్రాముల ద్రాక్షలో 67 నుంచి 71 గ్రాముల కేలరీలు ఉంటాయి. కొవ్వు పదార్థాలు ఉండవు. ఇందులోని పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్స్, కరిగే పీచు పదార్థాలన్నీ కూడా బాడీలోని కొవ్వుని కరిగించి బరువుని తగ్గించడంలో హెల్ప్ చేస్తుంది.


బరువు తగ్గించడంలో నిమ్మకాయ.. విటమిన్ సి ఎక్కువగా ఉండే పండ్లలో నిమ్మకాయ ఒకటి. ఇందులో బాడీకి అవసరమైన విటమిన్స్, మినరల్స్, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇది బాడీలోని కొవ్వుని కరిగించి ఊబకాయాన్ని తగ్గించడంలో హెల్ప్ చేస్తుంది. రోజూ ఓ గ్లాసు నిమ్మరసం తీసుకుంటే బాడీలో జీవక్రియలు పెరిగి శరీర బరువు తగ్గుతుంది. అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కడుపు, ప్రేగుల్లో ఇన్ఫెక్షన్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. చెడు బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. ప్రేగు కదలికలను మెరుగ్గా చేస్తాయి. ఇది బాడీలోని చెడు కొలెస్ట్రాల్‌ని కరిగించి శరీర బరువుని తగ్గించడంలో సాయపడుతుంది. ఊబకాయం, గుండె సమస్యలు ఉన్నవారు అల్లాన్ని ఆహారంలో చేర్చడం ద్వారా గుండె సమస్యల్ని తగ్గించుకోవచ్చు.

పుదీనా నోటితో పాటి బాడీని కూడా రిఫ్రెష్ చేస్తుంది. జీర్ణక్రియని మెరుగ్గా చేస్తుంది. బాడీలో జీవక్రియను పెంచుతుంది. కేలరీలు లేకుండా బరువు తగ్గడానికి సాయపడే ఫుడ్స్‌లో పుదీనా ఒకటి. దీనిని మీ ఫుడ్‌లో చేర్చడం వల్ల స్పీడ్‌గా బరువు తగ్గుతారు. వీటన్నింటి కలయిక వల్ల త్వరగా బరువు తగ్గుతారు.

వెయిట్ లాస్ జర్నీ సక్సెస్ అవ్వడానికి.. హెల్తీ బ్రేక్‌ఫాస్ట్ పునాది అనొచ్చు. ఉదయాన్నే బ్రేక్‌ఫాస్ట్ చేయడం ఆరోగ్యానికి ఎంతో అవసరం. అది మన శరీరంలో జీవక్రియలకు దోహదం చేస్తుంది. మన రోజువారీ పనులు చేసేందుకు శక్తిని అందిస్తుంది. మన భారతదేశంలో ఎన్నో హెల్తీ బ్రేక్‌ఫాస్ట్ ఆప్షన్స్ ఉన్నాయి. ఉదయం పూట మనం తీసుకునే ఆహారం పోషకాలతో

## తగ్గాలనుకుంటున్నారా..?





నిండి ఉండాలని, మనల్ని ఎక్కువసేపు సంతృప్తిగా ఉంచేవి ఎంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. బరువు తగ్గడానికి మీకు సహాయపడే ఆరు ఆరోగ్యకరమైన బ్రేక్‌ఫాస్ట్ కాంబినేషన్స్ ఈ స్టోరీలో చూద్దాం.

ఓట్స్, పెరుగు, బెర్రీస్.. ఓట్స్‌లోని అధిక ఫైబర్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్ కంటెంట్ కారణంగా, మీ కడుపు ఎక్కువసేపు నిండుగా ఉంటుంది. ఓట్స్ రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయి. ఇది బరువు తగ్గడాన్ని ప్రోత్సహిస్తుంది. పెరుగులోని ప్రోబయోటిక్స్ పేగు ఆరోగ్యానికి తోడ్పడతాయి. ఇది జీవక్రియను మెరుగుపరుస్తుంది. బెర్రీస్‌లో విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి. మీరు ఉదయం పూట ఓట్స్‌లో పెరుగు, బెర్రీస్ కలుపుకుని తింటే.. త్వరగా వెయిట్ లాస్ అవుతారు.

అటుకులు, మొలకలు.. అటుకుల్లో గ్లూకోజ్, క్యాలరీలు, కొవ్వుల్లాంటి బరువు పెంచే పదార్థాలు అసలు ఉండవు. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు వెంటనే దీనిని తమ ఆహారంలో చేర్చుకోవడం ఉత్తమం. అటుకలలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది.. ఇది రక్తహీనత సమస్యలున్న వారికి ఇది మంచి ఆహారం. ఇందులో ఫైబర్ సమృద్ధిగా ఉండడంతో తేలికగా జీర్ణమవుతుంది. ఇందులోని ఎ, బి, సి, కె-విటమిన్లు, ప్రొటీన్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. మొలకల్లో విటమిన్లు, ప్రొటీన్లు సమృద్ధిగా ఉంటాయి. ఇది బరువు నియంత్రణలో సహాయపడుతుంది. అటుకులు, మొలకల కాంబినేషన్.. మీమ్మల్ని రోజంతా యాక్టివ్‌గా, నిండుగా ఉంచుతుంది. బరువు తగ్గాలనుకునేవారికి ఇది బెస్ట్

ఇడ్లీ, చట్నీ, సాంబార్..ఇడ్లీని ఆవిరిలో వండుతారు. దీనిలో కొవ్వు, క్యాలరీలు తక్కువగా ఉంటాయి. సాంబార్ పప్పు, రకరకాల కూరగాయలతో తయారు చేస్తారి. దీనిలో ప్రొటీన్, ఫైబర్, పోషకాలు మెండుగా ఉంటాయి. కొబ్బరి, వేరుశనగ వంటి చట్నీలలోనూ ప్రొటీన్, మంచి కొవ్వులు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేయడంతో పాటు.. బరువును కంట్రోల్‌లో ఉంచుతాయి.

డాలియా, కూరగాయలు..డాలియాలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి, ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. దీన్ని ఇంకా హెల్తీగా మార్చడానికి కూరగాయలు ఎక్కువగా వేయండి. కూరగాయలలో మినరల్స్, విటమిన్లు మెండుగా ఉంటాయి. ఇది మిమ్మల్ని సంతృప్తికరంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. వీట్ బ్రెడ్, గుడ్డు..గుడ్డు పోషకాల నిలయం. ఇందులో మాంసకృత్తులు (ప్రోటీన్), అత్యవసరమైన 9 అమైనో ఆమ్లాలు, బి కాంప్లెక్స్ విటమిన్లు, డి విటమిన్, ఖనిజాలు దండిగా ఉంటాయి. హెూల్ వీట్‌బ్రెడ్ ఫైబర్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లను అందిస్తుంది. ఈ కాంబినేషన్‌లో ప్రొటీన్ అధికంగా ఉంటుంది. ఇది మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. క్వినోవా ఉప్మా.. శరీరానికి కావాల్సిన తొమ్మిది రకాల అమైనో ఆమ్లాలు క్వినోవాలో ఉంటాయి. వీటితో పాటు ప్రొటీన్ పుష్కలంగా లభించే ఈ ధాన్యంలో.. మెగ్నీషియం, కాపర్ వంటి ఖనిజాలూ ఉంటాయి. ఇవి ఎముక ఆరోగ్యానికి, జీవక్రియల పనితీరును మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

# పంటి నొప్పిగా ఉందా..















చాలా కారణాల వల్ల కొంతమందికి దంత సమస్యలు, చిగుళ్ళ సమస్యలు ఎదురైతే. ఇందులో నోటి శుభ్రత లేకపోవడం, ముఖ్యంగా రాత్రుళ్ళు భోజనం తర్వాత నోటిని క్లీన్ చేయకపోవడం ఉంటాయి. ఈ కారణాల వల్ల నోటిలోనే బ్యాక్టీరియా పెరిగి దంతాల ఆరోగ్యం పాడవుతుంది. దీంతో భరించలేని నొప్పి కూడా వస్తుంది. అయితే, ఈ నొప్పి అనేది రాత్రుళ్ళు వస్తే ఇబ్బందిగా ఉంటుంది. అలాంటప్పుడు కొన్ని టిప్స్ పాటించొచ్చు. వీటి వల్ల చాలా వరకూ సమస్యని తగ్గించుకోవచ్చు. అవేంటో మరి ఇప్పుడు చూద్దాం.

వెలగపండు.. వెలగపండుని దేవుళ్ళకి ప్రసాదంగా సమర్పిస్తారు. ఈ ఫ్రూట్‌ని సిరప్‌లా చేసి తాగడం మంచిది. ఈ పండులో క్యాన్సర్, మధుమేహం, ఊబకాయం, దంతాలు, చిగుళ్ళ సమస్యలు దూరమవుతాయి. కాబట్టి పంటినొప్పిగా ఉన్నప్పుడు ఈ పండుని తీసుకోండి.

పిప్పర్‌మెంట్ ఆయిల్.. పుదీనా ఆకుల్లో మెంథాల్ అనే సహజ సమ్మేళనం పుష్కలంగా ఉంటుంది. దీనిని వాడడం వల్ల నొప్పి తగ్గుతుంది. దీనిని వాడి సమస్య తగ్గేందుకు ముందుగా కొబ్బరి నూనెలో ఆరు చుక్కల పిప్పరమెంట్ ఆయిల్ కలపండి. ఈ నూనెలో దూదిని ముంచి నొప్పి ఉన్న పంటి రాయండి. ఇలా చేస్తే కచ్చితంగా నొప్పి తగ్గుతుంది.

ఉప్పు నీటితో.. దంతసమస్యల్ని దూరం చేయడంలో ఉప్పు నీరు కూడా కీ రోల్ పోషిస్తాయి. ఇందుకోసం ఓ గ్లాసు గోరువెచ్చని నీటిలో ఓ టీ స్పూన్ ఉప్పు కలపండి. దీనిని నోటిలో వేసుకుని 30 సెకన్ల పాటు పుక్కిలించండి. దీని వల్ల చిగుళ్ళ సమస్యలు దూరమవుతాయి.

నేరేడు పండు.. వీటిని చూడగానే చాలా మందికి నోరూరిపోతుంటుంది. వీటిని తినడం వల్ల ఎన్నో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయి. ముఖ్యంగా నోటి దుర్వాసన దూరమై చిగుళ్ళ ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఈ పండులో విటమిన్ ఎ, సిలు పుష్కలంగా ఉండడం వల్ల నోటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

అతిమధురం.. దీనిని వాడడం వల్ల మన శరీరంలో ఇమ్యూనిటీ పెరుగుతుంది. ఆయుర్వేద నిపుణుల ప్రకారం తియ్యగా ఉండే ఈ మూలిక పంటి నొప్పి, పొడి దగ్గు, గొంతు నొప్పి, షుగర్ వంటి సమస్యలు దూరమవుతుంది. ఏం చేయాలంటే.. రాత్రి పడుకునే ముందు ఓ గ్లాసు నీటిలో అతి మధురం ముక్కని నానబెట్టి ఉదయాన్నే ఆ నీటితో పుక్కిలించాలి. ఇలా చేయడం వల్ల చిగుళ్లు, దంత సమస్యలు దూరమవుతాయి.

వేపాకులు.. వేప..ఈ అద్భుత మూలిక చాలా చేదుగా ఉంటుంది. ఇది అన్ని విధాలుగా ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

వేపలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ కూడా సమస్యలతో పోరాడడానికి హెల్ప్ చేస్తాయి. ఆరోగ్య నిపుణుల ప్రకారం, వేపాకుల్లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ మైక్రోబియల్ లక్షణాలు, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు, యాంటీ వైరల్ లక్షణాలతో నిండి ఉన్నాయి. అందుకే, ఆయుర్వేదంలో దీనిని దంతసమస్యలకి ట్రీట్‌మెంట్‌గా వాడతారు. ఇన్ని ఆరోగ్య గుణాలున్న వేపాకులని కొద్దిగా నమిలి తినాలి. దీని వల్ల దంత, చిగుళ్ళ సమస్యలతో పాటు, నోటి దుర్వాసన కూడా దూరమవుతుంది. అయితే, ఈ టిప్స్ వాడినప్పుడు ఫలితం లేకపోతే వెంటనే డాక్టర్‌ని కలిసి సమస్య గురించి అడిగి ట్రీట్‌మెంట్ తీసుకోవడం ఉత్తమం.

# క్యాన్సర్‌కు చెక్ పెట్టవచ్చు..!

క్యాన్సర్ ప్రాణాంతక వ్యాధి. ప్రపంచవ్యాప్తంగా ఏటా లక్షలాది మంది ప్రాణాలను బలగొంటుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న మరణాలకు.. రెండవ ప్రధాన కారణం క్యాన్సర్. క్యాన్సర్ మన శరీరంలో ఎక్కడైనా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. వంశపారపర్యంగా వచ్చే క్యాన్సర్లు రాకుండా ఆపడం కొంచెం కష్టమే.. జీవనశైలి కారణంగానూ కొన్ని రకాల క్యాన్సర్లు వచ్చే ప్రమాదం ఉంది. మీ లైఫ్‌స్టైల్‌లో మార్పులు చేస్తే ఈ క్యాన్సర్ల నుంచి దూరంగా ఉండొచ్చు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, స్మోకింగ్, ఆల్కహాల్‌కు దూరంగా ఉండటం, వ్యాయమం చేయడం వంటి అలవాట్లతో.. క్యాన్సర్ ముప్పును తగ్గించుకోవచ్చు. శరీరంలో క్యాన్సర్ పెరుగుదలను నిరోధించే సామర్థ్యం ఉన్న ఖనిజాలు, విటమిన్ల గురించి ఈ స్టోరీలో చూద్దాం.

ఈ విటమిన్లు శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. ఇవి ఫ్రీరాడికల్స్ వల్ల శరీర




కణాలను రక్షించడానికి సహాయపడతాయి. ఫ్రీ రాడికల్స్ క్యాన్సర్ అభివృద్ధికి దోహద పడతాయి. విటమిన్ సి, ఇ మ్యూటాజెనిసిస్, కార్సినోజెనిసిస్‌ను నిరోధించే సామర్థ్యం ఉంది. ఇవి క్యాన్సర్ కణాల పెరుగుదలను, క్యాన్సర్ కారకం-ప్రేరిత నష్టాన్ని ఆపుతాయి.పండ్లు, సిట్రస్ పండ్లు, క్యారెట్లు, పాలకూర, బ్రకోలీ, నట్స్ వంటి ఆహార పదార్థాలలో ఈ పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మీ డైట్‌లో ఎక్కవగా చేర్చుకుంటే.. క్యాన్సర్ ముప్పును తగ్గించవచ్చు.

విటమిన్ డి.. రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచడానికి, ఎముకలను బలంగా ఉంచడానికి విటమిన్ డి ముఖ్యం. విటమిన్ డి స్థాయిలు తగినంత ఉంటే.. కొన్ని క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించవచ్చని అధ్యయనాలను చెబుతున్నారు. విటమిన్ డి సప్లిమెంట్లను క్రమం తప్పకుండా తీసుకునే వ్యక్తులు మెలనోమా, కొలొరెక్టల్ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ వచ్చే ప్రమాదం తక్కువగా ఉందని అధ్యయనాలు కనుగొన్నాయి. విటమిన్ డి తగినంత పొందడానికి రోజూ ఉదయం, సాయంత్రం 10 నిమిషాల పాటు.. సూర్యరశ్మిలో ఉండాలి. సాల్మన్, మారేరెల్ వంటి ఆహారాలను మీ డైట్‌లో చేర్చుకోండి. విటమిన్ కె.. విటమిన్ కె కు క్యాన్సర్ వ్యతిరేక లక్షణాలు ఉంటాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. విటమిన్ కె క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి. కాలె, పాలకూర వంటి ఆకు కూరల్లో విటమిన్ కె సమృద్ధిగా ఉంటాయి. సెలీనియం ఒక ట్రేస్ మినరల్, ఇది యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. మరమ్మత్తులో సెలీ నియం సహాయపడుతుంది. కోక్రాన్‌లో 13 అధ్యయనాల సమీక్షలో, అత్యధిక సెలీనియం తీసుకునే సమూహాలలో 31% క్యాన్సర్ ప్రమాదాన్ని, 45% క్యాన్సర్ మరణాల ప్రమాదాన్ని తగ్గించింది. సెలీనియం బ్రెజిలియన్ గింజలు, సీఫుడ్, కొబ్బరి, తృణధాన్యాలు వంటి ఆహారాలలో సమృద్ధిగా ఉంటుంది. జింక్.. రోగనిరోధక పనితీరు, కణాల పెరుగుదలకు జింక్ అవసరం. జింక్ ఆక్సీకరణ ఒత్తిడిని నియంత్రించడానికి కీలకపాత్ర పోషిస్తాయి. క్యాన్సర్ రాకుండా రక్షిస్తుంది. అయితే, అధిక మోతాదులో జింక్ తీసుకుంటే.. ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. మెగ్నీషియం.. మెగ్నీషియం శరీరంలోని వందలాది జీవరసాయన ప్రతిచర్యలలో పాల్గొంటుంది. మన ఆరోగ్యాన్ని రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

# ఈ ఆకులతో ప్యాక్ వేస్తే..





కాలంతో సంబంధం లేకుండా ప్రతీ సీజన్‌లో లభించే పండ్లలో జామకాయ ఒకటి. తక్కువ ఖర్చులో లభించే ఈ పండ్లతో ఆరోగ్యానికి ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి. శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడం, జీర్ణ వ్యవస్థకు మేలు చేయడం వంటి ఎన్నో లాభాలు ఉన్నాయి. జామ కాయలలోనే కాదు.. జామ ఆకులలోనూ పోషకాలు పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

జామ ఆకులు.. సౌందర్య పోషణకూ సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. వీటిలో యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు మెండుగా ఉంటాయి. వీటితో పాటు పాలీఫెనాల్స్, కెరోటినాయిడ్లు, ఫ్లేవనాయిడ్స్, టానిన్ కెమికల్స్ ఉంటాయి. బ్యూటీ కేర్ జామ ఆకులు ఎలా యాడ్ చేసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

బ్లాక్‌హెడ్స్‌కు చెక్ పెడుతుంది..! బ్లాక్‌హెడ్స్ సమస్యకు జామాకులతో సులభంగా చెక్ పెట్టవచ్చు. దీనికోసం ఒక టేబుల్ స్పూన్ జామాకు పేస్ట్‌ని తీసుకోవాలి. దానికి అంతేమొత్తంలో కలబంద గుజ్జు, చిటికెడు పసుపుని కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకోవాలి. అలా 20 నిమిషాల పాటు ఉంచిన తర్వాత చల్లటి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. వారానికి మూడుసార్లు ఇలా చేస్తే బ్లాక్ హెడ్స్ దూరం అవుతాయి.

జిడ్డు చర్మం ఉంటే..జిడ్డు చర్మం ఉన్నవారు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటు ఉంటారు. మీరు జిడ్డు చర్మం కారణంగా బాధపడుతుంటే.. గుప్పెడు జామాకులను మెత్తగా నూరి, దానికి రెండు చెంచాల నిమ్మరసం కలిపి ముఖానికి ప్యాక్‌లా అప్లై చేయండి. దీన్ని అరగంట పాటు ఆరనిచ్చి చన్నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచూ చేస్తే.. జిడ్డు పోయి.. తాజాగా ఉంటారు.?






మొటిమలను నివారిస్తాయి.. ఈ రోజుల్లో చాలామంది అమ్మాయిలు మొటిమల సమస్యతో బాధపడుతున్నారు. అలాంటి వారికి జామాకు చక్కటి పరిష్కారం చూపుతుంది. జామాకులో యాంటీసెప్టిక్ గుణాలు అధికంగా ఉంటాయి. అవి మొటిమలకు కారణమయ్యే బ్యాక్టీరియాని నశింపజేస్తాయి. దీనికోసం జామాకులతో చేసిన పేస్ట్‌ని మొటిమల దగ్గర అప్లై చేసుకోవాలి. ఇలా ప్రతిరోజూ క్రమం తప్పకుండా చేస్తే మంచి రిజల్ట్స్ ఉంటాయి.

స్కిన్ ఇరిటేషన్ ఉంటే.. కప్పు మరిగే నీటిలో గుప్పెడు జామాకులను వేసి పది నిమిషాలు ఉడికించాలి. ఈ నీటిని వడకట్టి చల్లారాక స్ప్రే బాటిల్‌లో నింపాలి. చర్మం ఇరిటేటింగ్‌గా ఉన్నప్పుడు దీన్ని కాస్త చల్లితే సరి. దీన్ని స్కిన్ ఇరిటేషన్ ఉన్నప్పుడు చల్లుకోండి.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం

## ప్రభుత్వ సహాయ న్యాయవాది, నా చిరకాల మిత్రుడు...

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



మైదుకూరు సివిల్ జడ్జి కోర్టులో ప్రభుత్వ సహాయ న్యాయవాది గా పనిచేసిన వెల్లాల. జ్వాలా నరసింహ శర్మ పదవీకాలం ముగిసినందున గురువారం మధ్యాహ్నం ఘనంగా సన్మాన కార్యక్రమం జరిగింది.జ్వాల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి రెద్య%శీ% వెంకటసుబ్బారెడ్డి జ్వాలా నరసింహ శర్మను, ఆయన సతీమణి న్యాయవాది శ్రీమతి వెల్లాల అనురాధ లకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రెద్య%శీ% మాట్లాడుతూ... నా చిరకాల మిత్రుడు జ్వాలా తన పదవీకాలంలో, తన వృత్తిలో నీతి, నిజాయితీ, నిక్కచ్చిగా పనిచేశారని రెద్య%శీ% కితాబిచ్చారు.

# ట్రాఫిక్ రద్దీ తగ్గించి పండుగను సంతోషంగా జరుపుకుందాం

**ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పోలీస్ వారి సలహాలు సూచనలు పాటించాలి
రోడ్డుకు వచ్చిపోయే ప్రజలకు ఇబ్బందికరంగా షాపుల యజమానులు బోర్డులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దు.
షాపుల ముందు డీజే బాక్సులు పెట్టవద్దు
డిజె సౌండ్, సౌండ్ పొల్యూషన్ వల్ల ఆరోగ్యాలు పాడు చేసుకోవద్దు.
షాపింగ్ మాల్ ఇతర షాపుల యజమానులు తాత్కాలికంగా పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేసుకోవాలి, ట్రాఫిక్ నియంత్రణ గురించి పెద్దపెద్ద షాప్ ల వద్ద సెక్యూరిటీ గార్డును పెట్టుకోవాలి

**సిద్దిపేట ట్రాఫిక్ ఏసీపి సుమన్ కుమార్.**

దసరా, బతుకమ్మ పండుగ సందర్భంగా భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున ఆలయాలు, షాపింగ్ మాల్స్, మార్కెట్లు, రోడ్లపైకి వస్తారు. ఈ సందర్భంగా పట్టణంలో ట్రాఫిక్ రద్దీ విపరీతంగా పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా షాపింగ్ కాంప్లెక్స్ వద్ద వాహనదారులకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ప్రజలందరూ సహకరించి, స్వీయ క్రమశిక్షణ పాటిస్తేనే ఈ రద్దీని సులభంగా నియంత్రించవచ్చు.
అడ్డదిడ్డంగా వాహనాలు పార్క్ చేస్తే:
ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది.
అత్యవసర సేవలకు ఆటంకం కలుగుతుంది.
వాహనదారులకే ఇబ్బందులు వస్తాయి.
వాహనాలను ప్రత్యేకంగా గుర్తించిన పార్కింగ్ ప్రదేశాల్లోనే పార్క్ చేయండి.
రహదారుల మధ్యలో, మార్కెట్ రోడ్లలో, దేవాలయాల సమీపంలో వాహనాలు అడ్డుగా నిలపకండి.
ట్రాఫిక్ పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించండి.
అత్యవసర వాహనాలకు అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలు మొదలైనవి వెంటనే దారి ఇవ్వండి.
ప్రత్యేక ట్రాఫిక్ ఆంక్షలు:పాత బస్టాండ్, సుభాష్ రోడ్డుకు కేవలం బైకులు మాత్రమే అనుమతి. ఆటోలు, కార్లకు ప్రవేశం లేదు.
పుష్పాంజలి ఎక్స్ రోడ్డు, సుభాష్ రోడ్డుకు బైకులకే అనుమతి. ఫోర్ వీలర్స్, ఆటోలు అనుమతి లేదు.
మార్కెట్, మాంగల్య షాపింగ్ మాల్ వరకు కేవలం బైకులు మాత్రమే వెళ్లవచ్చు. ఆటోలు, కార్లు నిషేధం.
సంతోషిమాత ఆలయం,సుభాష్ రోడ్డు వైపు బైకులు మాత్రమే అనుమతి.
బురుజు, సుభాష్ రోడ్డు మార్గం కేవలం బైకులు మాత్రమే వాడాలి. ఇరువైపులా కార్లు, ఆటోలు అనుమతి లేదు.
ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు ఉదయం 10 గంటల లోపు సరుకులు దిచ్చుకోవాలి తిరిగి రాత్రి 8 గంటల తర్వాత మాత్రమే ప్రవేశం ఉంటుంది.
ప్రతి ఒక్కరు స్వీయ క్రమశిక్షణతో ముందడుగు వేస్తేనే పండుగ సమయాన్ని సుఖశాంతులతో గడపవచ్చు సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ అన్నారు.

## కొలిమిగుండ్లలో శ్రమదానం...

**కొలిమిగుండ్ల సెప్టెంబర్ 25 (ఉదయం న్యూస్)**



కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక సంత మార్కెట్ లో గురువారం నాడు స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్, అనే శ్రమదానం కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి, చంద్రమౌళి, గ్రామపంచాయతీ కార్యదర్శి ఉదయ్ కుమార్ పాల్గొన్నారు. సంత మార్కెట్లో అధికారులు గ్రామపంచాయతీ సిబ్బంది కలిసి పొరకలు చేత పట్టుకొని చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలలో చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రత పాటించాలని అలాంటిప్పుడే వ్యాధులు రాకుండా దూరంగా ఉంటాయని ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి తెలిపారు.

## జానపాడు లో ఆరోగ్యశాఖ ఇంటింటి సర్వే

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, సెప్టెంబర్ 25 :**



పిడుగురాళ్ల మండలం జానపాడు గ్రామం లోని జానపాడు-1 సచివాలయ పరిధిలో గురువారం జ్వరాల సర్వే స్పెషల్ క్యాంపు సంబంధించి ఇంటింటి సర్వే నిర్వహించడం జరిగింది. గురువారం గ్రామంలోని సుమారు 72 గృహాలను సందర్శించడం జరిగింది. సాధారణ జ్వరాలకు సంబంధించి ముగ్గురిని గుర్తించడం జరిగిందని, వారికి వైద్య సేవలు అందించడం జరిగిందని వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా ఆరోగ్య కార్యకర్త జె.రమాదేవి, బి. శ్రావణి, పి. శిరీష, డి. శివ పార్వతి, ఆషా ఆరోగ్య కార్యకర్తలు, ఎస్ కే. జానీ మీరా, సర్వేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పి డి పి వర్క్ నిర్వహించడమైనదని ఆరోగ్య శాఖ సిబ్బంది తెలిపారు.

## బ్రహ్మంగారిమఠంలో స్వచ్ఛతాహి సేవ...

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



దీన్ దయాల్ ఉపాధ్యాయ పండిట్ జయంతి సందర్భంగా గురువారం బ్రహ్మంగారిమఠంలో స్వచ్ఛతాహి సేవ 2025 కార్యక్రమంలో భాగంగా ఏక్ దిన్, ఏక్ గంటా, ఏక్ సాద్ కార్యక్రమం ఘనంగా జరిగింది. మఠం పరిసరాలను పరిశుభ్రంగా చేసి, చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల తెదేపా అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలను, పబ్లిక్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు.కాగా మండలంలోని అన్ని పంచాయతీల్లో స్వచ్ఛతాహి కార్యక్రమాలు జరిగాయి. పై కార్యక్రమాల్లో డిప్యూటీ ఎంపీడీవో వెంకటసుబ్బయ్య ,సొసైటీ చైర్మన్ సాంబశివారెడ్డి, సర్పంచ్ లు వేమిరెడ్డి మునిరెడ్డి , చిలమల నారాయణ ,పూజా శివ, మేకల సుధాకర్, బాలగాని నారాయణ, లగసాని నాగరాజు తో సహా వివిధ శాఖల అధికారులు , పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ ఉద్యోగులు, సిబ్బంది , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌లి యాదవ్ సూచనలతో చౌదరి వారి పల్లె గ్రామంలో ఐదు లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన మండల తెదేపా అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి. చిత్రంలో డిప్యూటీ ఎంపీడీవో వెంకటసుబ్బయ్య, సహకార సంఘం చైర్మన్ సాంబశివారెడ్డి, పూజా శివ , మేకల సుధాకర్, స్థానిక నాయకులు లింగం దిన్నె సిద్ధారెడ్డి, కొండారెడ్డి, నాగచంద్రుడు, సుబ్బ కృష్ణారెడ్డి, సుభాస్కర్ రెడ్డి, డ్రోన్ చంద్ర ఓబుల్ రెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మనోజ్ కుమార్ తో సహా నాయకులు ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వీరు ప్రభుత్వం మంజూరు చేసిన డ్రోన్ యంత్రాన్ని పరిశీలించారు.

## ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహెూబిలంలో స్వాతి సందర్భంగా సుదర్శన హెూమం పూర్ణావతి కార్యక్రమం

**ఉదయం న్యూస్ అహెూబిలం**



నంద్యాల జిల్లా..
ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహెూబిలంలో గురువారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రధాన అర్చకుడు కిడాంబి వేణుగో %=ఇ%పాలం స్వామి ఆధ్వర్యంలో సుదర్శన హెూమం కార్యక్రమం నిర్వహించారు శ్రీ ప్రహ్లాద వరద స్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్లకు విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు పూజలలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు



## డెంగ్యూ నివారణ చర్యలు:

**సి హెచ్ ఓ రామ్మోహన్ రెడ్డి:**

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**

గురువారం నాడు స్థానిక మండల పరిధిలోని కామినేనిపల్లె గ్రామంలో డెంగ్యూ కేసు నమోదు కావటం వల్ల వైద్యఅధికారుల ఆదేశాల మేరకు డెంగ్యూ సోకిన వ్యక్తి చుట్టుపక్కల 100 ఇండ్లలో పైరెత్రం స్ప్రేచేయించడం జరిగినది. మరియు మురికి కాలువలో అబేట్ మందును స్ప్రే చేయించి నీటి నిలువులపై వేస్ట్ ఇంజన్ ఆయిల్ పిచికారి చేయించారు .నీటి నిలువలున్న కంటైనర్లను తొలగించారు.మరియు పంచాయతీ సెక్రెటరీ రాయుడు మాట్లాడుతూ ఈరోజు సాయంత్రం 6 గంటల తర్వాత ఫాగింగ్ చేస్తున్నట్లు తెలిపారు. సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి మరియు సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి దోమల నివారణకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ వెంకట రాయుడు మరియు ఏఎన్ఎం చెన్నమ్మ, మౌలాలి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్కన్నపెట మండలంలో కోటి యాభై లక్షల తో నిర్మించనున్న ఎంపీడీవో కార్యాలయ భవనానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న



**హుస్నాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.
చాలా కాలం నుండి సొంత భవనం లేకుండా అద్దె భవనంలో కొనసాగుతున్న ఎంపీడీవో కార్యాలయానికి కోటి 50 లక్షలతో నిర్మాణం చేపట్టి శంకుస్థాపన కార్యక్రమం చేసుకున్నాం. అలాగే తాసిల్దార్ కార్యాలయం త్వరలో శంకుస్థాపన చేసి భవనం నిర్మిస్తామని తెలిపారు. ఈ ప్రాంతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాం పలు రోడ్లు, గ్రామపంచాయతీ భవనాల శంకుస్థాపన పలు ప్రారంభోత్సవాలు చేసుకున్నాం. గౌరవెల్లి ప్రాజెక్ట్ నుండి నీటిని విడుదల కోసం కాలువల భూ సేకరణ ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పూలమాలవేసి నివాళులర్పించారు...

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



నంద్యాల పట్టణం సంజీవనగర్ కాలానికి చెందిన భూమా కుటుంబ అభిమాని మాజీ కౌన్సిలర్ మామిడి నాగరాజు గారు అనారోగ్యంతో మృతి చెందారు అన్న విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి గారు అక్కడికి వెళ్లి మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు...అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ భూమా కుటుంబం టిడిపి ప్రభుత్వం ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చిన ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి గారు...

## కరీంనగర్ పోలీస్ సిబ్బంది పెండింగ్ బిల్లుల కోసం విన్నపం:

**కరీంనగర్ ప్రతినిధి,ఉదయం న్యూస్**



రాష్ట్రంలో ఇతర ప్రభుత్వ శాఖలకు 2018 పే రివిజన్ కమిషన్ %ూ=జ%, బకాయిలు చెల్లించినప్పటికీ, కరీంనగర్ పోలీస్ డిపార్ట్‌మెంట్ సిబ్బందికి మాత్రం ఇంతవరకు పెండింగ్ బిల్లులు అందలేదని కరీంనగర్ జిల్లా పోలీస్ సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయమై పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఒక వినతి పత్రం సమర్పించింది.
ప్రధాన డిమాండ్లు:
జనవరి 2024 నుండి రావలసిన సరెండర్స్, అడిషనల్ సరెండర్స్.
6 నెలల జనరల్ ప్రావిడెంట్ ఫండ్ %+ూఖీ%, బకాయిలు.
2018 %ూ=జ% బకాయిలు, ఇతర జిల్లాలకు ఇప్పటికే చెల్లించినప్పటికీ కరీంనగర్‌కు పెండింగ్‌లో ఉన్నాయి.
2023 నుండి ట్రావెలింగ్ అలవెన్స్ టిఏ, బకాయిలు.
సిబ్బంది ఇబ్బందులు:
పోలీస్ సిబ్బంది ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను ఈ వినతి పత్రంలో ప్రస్తావించారు. కొత్త అకాడమిక్ సంవత్సరం ప్రారంభం కావడంతో తమ పిల్లల ఫీజులు చెల్లించలేక ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. ఈ పరిస్థితులను అర్థం చేసుకొని, దసరా పండుగకు ముందే పెండింగ్ బిల్లులను మంజూరు చేసి తమ కుటుంబాలు పండుగను సంతోషంగా జరుపుకునేలా చూడాలని మంత్రి కోరారు.
రానున్న దసరా పండుగ నేపథ్యంలో, ఒక తల్లిగా తమ బాధలను అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బకాయిలు వెంటనే మంజూరు చేయాలని పోలీస్ సంఘం కోరింది.

## వేద పాఠశాల ప్రహారి గోడకు 25 లక్షలు మంజూరు

**ఎమ్మెల్యే ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన వేద పాఠశాల చంద్ర స్వామిలి**

**బ్రహ్మంగారి మఠం ఉదయం ప్రతినిధి**



బ్రహ్మంగారి మఠం మండలంలోని నరసన్న పల్లె గ్రామంలో ఉన్న శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి స్వయంభియోగ వేదపాఠశాల ప్రహరి గోడ నిర్మాణం కొరకు దేవాదాయ శాఖ నిధులతో 25 లక్షలు రూపాయలు మంజూరు చేసిన మైదుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఈ సందర్భంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి స్వయంభియోగ వేదపాఠశాల నిర్వాహకులు చంద్ర స్వామి హైదరాబాదులో ఎమ్మెల్యే నివాసం నందు మర్యాదపూర్వకంగా కలిసి పూల భూకైతో అభినందించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బలగాని నారాయణ యాదవ్, నాగిపోవు గంగయ్య, నాగిపోగు లక్ష్మణ్ ఉన్నారు

## ముక్కంటి సేవ లో నారా బ్రాహ్మణి



**ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి సెప్టెంబర్ 25**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహు కేతు దోష నివారణ పూజలను నిర్వహించుకునేందు కు గురువారం రాహు కాల సమయం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటిశాఖ మంత్రి నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి, కుమారుడు నారా దేవాన్ష్ ఆలయం కు విచ్చేశారు.ముందుగా వారికి దక్షిణ గోపురం వద్ద శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుదీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి, దివంగత నేత గోపాల క్రిష్ణా రెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ స్వాగతం పలికారు. తరువాత స్వామి అమ్మవార్ల ఆలయాల్లో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం వేద పండితులచే ప్రత్యేక ఆశీర్వచనం స్వామి అమ్మవార్ల కలంకారి చిత్ర పటం తీర్ద ప్రసాదాలు బొజ్జల రిషితా రెడ్డి బ్రాహ్మణి కు అందజేశారు. ఈ కారిక్రమం లో ఫొటో కాల్ ఎఈఒ మోహన్, ఆలయ ఎ ఈ ఒ విద్యాసాగర్ రెడ్డి, పిర్వఒ రాజ తదితరులు పాల్గొన్నారు

ఉదయం న్యూస్



# కలియుగ దైవం కాసులపై కన్నేసిన జగన్మోహన్ రెడ్డి

**దేవుని సొమ్ము కాజేసిన వారు కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



కలియుగ దైవమైన సాక్షాత్తు శ్రీ వెంకటేశ్వర స్వామి కాసులపైనే మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కన్నేసారని తుగ్గలి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియజేశారు.గురువారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలో తెలుగుదేశం పార్టీ తుగ్గలి మండల అధ్యక్షులు ఆర్.తిరుపాల్ నాయుడు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో అధికారమనే అహంతో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఆయన ఆరోపించారు.రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసి పంతాలు పట్టింపులకు తెర తీసి ఎన్నో ఘోరాలు సృష్టించాడని ఆయన తెలియజేశారు.చివరికి కలియుగ ప్రత్యక్ష దైవం ఖజానా పైనే కన్నేసి ఇంత ఘోరానికి ఒడికట్టాడని ఆయన తెలియజేశారు.జగన్ మోహన్ రెడ్డి 2019లో తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత భూమన కరుణాకర్ రెడ్డిను టీటీడీ చైర్మన్ గా నియమించి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దోచుకోవడానికి అడ్డాగా మార్చుకున్నారని ఆయన తెలియజేశారు.భక్తులు ఏంతో భక్తి శ్రద్ధలతొ స్వీకరించే శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ చేయటం మొదలుకొని భక్తులకు అందించే నిత్యాన్నదానంలో నాణ్యత తగ్గించి చేతివాటం ప్రదర్శించి అవినీతికి పాల్పడిన నీచమైన చరిత్ర భూమన కరుణాకర్ రెడ్డి,జగన్ మోహన్ రెడ్డిదని మండల టిడిపి నాయకులు తెలియజేశారు.నిత్యం తిరుమల తిరుపతి దేవస్థానం ఏడుకొండల స్వామి నామాస్మరణతో మారుమోగిపోతూ ఉండటం ఆనవాయితీగా మారిపోయిందనే విషయం ప్రతిఒక్కరికి తెలిసు,కాని జగన్ మోహన్ రెడ్డి తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సందర్శనకు వెళ్ళిన సమయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నామస్మరణ చేయకుండా జై జగన్ మోహన్ రెడ్డి అంటు కేకలు వేసుకుంటూ వెళ్ళటం,జగన్ మోహన్ రెడ్డి శ్రీవారి ఆలయంలో అలా చేయడం తప్పని తెలిసిన ఇష్టారాజ్యంగా ఆయన వ్యవహరించారని వారు తెలియజేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు 2019 నుండి ఐదేళ్ళపాటు అధికారంలో ఉన్నప్పటికీ "బ్లా డైమండ్ అపహరణ" ప్రచార విషయంలో ఎందుకు ఎందుకు విచారణ జరపలేకపోయారని,అధికార యంత్రాంగం అంతా తమ గుప్పెట్లో ఉంచుకున్న జగన్ మోహన్ రెడ్డి గారు "బ్లా డైమండ్" విషయంలో నిందితులను ఎందుకు పట్టుకోలేక పోయారని వారు ప్రశ్నించారు. ఎందుకంటే "బ్లా డైమండ్ అపహరణ" అన్నది జగన్ మోహన్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన అసత్య ప్రచారం అయినందు వలన "బ్లా డైమండ్" విషయంలో ఎవరిని ఏమి చేయలేకపోయారని ప్రతిఒక్కరూ గ్రహించాలని వారు తెలియజేశారు.భక్తులకు అందించవలసిన స్వామి వారి దర్శనం టికెట్లను అమ్ముకొని అక్రమంగా లక్షలాది రూపాయలు సంపాదించుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు టీటీడీ ఉద్యోగులను వారికి అనుకూలంగా మలుచుకుని వారి ద్వారా భక్తులు సమర్పించిన డబ్బులను దోచుకున్నారని వారు విమర్శించారు.గత చరిత్రకు బిన్నంగా గతంలో ఎన్నడూ లేనివిధంగా శ్రీ వేంకటేశ్వర స్వామి బంగారాన్ని బ్యాంకులలో తాకట్టుపెట్టి అప్పు చేసిన పెద్ద ఘనపాటి జగన్ మోహన్ రెడ్డి అనే విషయాన్ని రాష్ట్ర ప్రజలు గ్రహించాలని వారు తెలియజేశారు.ప్రజల నమ్మకాన్ని,ప్రజల యొక్క మనోభావాలను కించపరుస్తూ అధికారాన్ని అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా వ్యవహరించి శ్రీవారి ఆలయాన్ని దోపిడికి అడ్డగా మార్చుకున్న జగన్ మోహన్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నేడు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పైన విమర్శలు చేయటం,విష ప్రచారం చేయటం సిగ్గుచేటని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుగ్గలి మాజీ ఎంపీటీసీ సభ్యులు వెంకటేష్, రైతు సంఘం తాలూకా అధికార ప్రతినిధి చక్రపాణి,యూనిట్ కో కన్వీనర్ కృష్ణ,రాతన మైరాముడు,గుడిసె గుప్పరాళ్ల సోమశేఖర్ గౌడ్,మామిళ్ళకుంట యడవల్లి తిమ్మప్ప,బీసీ సెల్ మండల కార్యదర్శి బోలా మల్లికార్జున,రంగస్వామి, రాంపురం మల్లయ్య,కోతికొండ నారాయణ, కాసిం,ఎద్దులదొడ్డి రవి,ముక్కెళ్ల గ్రామ పంచాయతీ సలహాదారుడు తలారి రామచంద్ర తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఉత్పత్తిదారుల సంఘం రైతులకు శిక్షణా కార్యక్రమం

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**




ఈ రోజు కృషి విజ్ఞాన కేంద్రం యాగంటిపల్లి ఆధ్వర్యంలో కొత్తపల్లి మండలం, వెలుగు ఆఫీస్ నందు రైతు ఉత్పత్తి దారుల సంఘ రైతులకు రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించి వివిధ పంటలయొక్క మేలైన యాజమాన్య పద్ధతులపై కేవీకే శాస్త్రవేత్తలు సుధాకర్, బాలరాజు, కృష్ణమూర్తి, రవి గౌడ్ లు అవగాహన కల్పించారు. ఇందులో రైతులు భూసార ఆధారిత ఎరువుల యాజమాన్యం చేపట్టి సాగు ఖర్చు తగ్గించాలని, సమగ్ర సస్యరక్షణ విధానాలద్వార పురుగు తెగుళ్ళ యాజమాన్యం చేపట్టాలని సూచించారు. కంది, మినుము వరి లోని మేలైన రకాలపై వివరించి అధిక దిగుబడులకు మేలైన రకాల వాడకం అలవర్చుకోవాలని తెలిపారు. పాడి పంట సమగ్రంగా ఆచరించి అధికదిగుబడులు పొందాలన్నారు.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి అమిరున్నిష బేగం, ఏ పీ ఎమ్ పుల్లయ్య, సి సి వెలుగు, నరసింహులు రైతులు మరియు మహిళా రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వులను తుంగలో తొక్కిన నంద్యాల జిల్లా ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా ఉత్తర్వులు జారీ చేసి సెప్టెంబర్ 23 నుంచి అక్టోబర్ 2 వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలకు దసరా సెలవులు ప్రకటించింది. అయినప్పటికీ నంద్యాల జిల్లాలో అనేక ప్రైవేట్ పాఠశాలలు అక్రమంగా, దౌర్జన్యంగా ప్రభుత్వం చెప్పిన నిబంధనలను ఉల్లంఘిస్తూ బలవంతపు పాఠశాల ల తరగతులు నిర్వహిస్తున్నారని పి.డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షులు %హా.వీ.ఐ%.రఫీ ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం పై వారు ఆవేదనవ్యక్తంచేశారు. స్థానిక పి డి ఎస్ యు కార్యాలయంలో నందు నిర్వహించిన పి డి ఎస్ యూ నంద్యాల డివిజన్ ముఖ్యకార్యకర్తల సమావేశం వారు పాల్గోని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు. మాట్లాడుతూ విద్యార్థులపై లాభాల దాహంతో ఈ ప్రైవేట్ యాజమాన్యం ప్రభుత్వ ఉత్తర్వులను తుంగలో తొక్కుతూ! విద్యార్థుల సెలవు హక్కులను ధిక్కరించడం తో పాటు విద్యార్థుల పట్ల మరియు జిల్లా విద్యాశాఖ అధికారుల పట్ల జిల్లా కేంద్రంలో ని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యల నిరాంకుశ వైఖరి ఎలా ఉందొ అర్థం అవుతుంది అని వారు అన్నారు. చదువుల పేరుతో విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు మలచే విధానానికి పిడిఎస్యు విద్యార్థి సంఘం ఏ విధంగానూ సాహించదాన్నారు.జిల్లా కేంద్రంలో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఈ అక్రమాలను తెలిసీనా జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు మౌనంగా కూర్చున్నారో? విద్యార్థుల హక్కులు ఉల్లంఘింపబడుతున్నప్పుడు అధికారుల నోళ్ళలో తాళాలు వేసుకున్నట్లుగా ఉన్న పరిస్థితి సహించదగినది కాదన్నారు. అధికారులు ఎవరి ఒత్తిడికి లొంగి ఇంత పెద్ద అన్యాయానికి కళు ్ళసమ్మేస్తున్నారు?అని ప్రశ్నించారు. కావున తక్షణమే ప్రైవేట్ పాఠశాల యాజమాన్యలు ప్రభుత్వం జరిచేసిన ఉత్తర్వులు ప్రకారం పాఠశాలలకు సెలవులు ప్రకటించాలని లేని పక్షం లో అ పాఠశాలల ఎదుట మేము పెద్దఎత్తున ధర్నాలు, ఆందోళనలు చేపడతామని విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి. లేకుంటే ఈ పోరాటాన్ని జిల్లా వ్యాప్తంగా మేము మరింత ముమ్మరం చేస్తాం అని వారు ఎచ్చరించారు.ఈ కార్యక్రమం లో పి డి ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు షైక్. షాహిద్, నాయకులు నవీన్,వినోద్,అశోక్, పేర్ల వెంకటేష్, స్టాలిన్, నరేందర్, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# దళితుల భూములను ఆక్రమించే ప్రయత్నం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

**అర్హులైన పేదలందరికీ భూములు మంజూరు చేయాలి,**

**పాపిరెడ్డి పల్లె దగ్గర యంత్రాలతో చదును చేసిన ప్రాంతంలో పర్యటించిన సిపిఎం బృందం**

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



బ్రహ్మంగారిమఠం మండలం పాపిరెడ్డి పల్లె గ్రామం, పలుగురాళ్లపల్లె పార్ట్ ఫోర్ రెవెన్యూ పొలం 247 సర్వేనెంబర్ నందు మూడు రోజుల క్రితం భూ కబ్జాదారులు యంత్రాలతో చదును చేసి భూమిని ఆక్రమించే ప్రయత్నం చేసిన భూమిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి,శివకుమార్ ఆధ్వర్యంలో బ్రహ్మంగారిమఠం మండల కమిటీ పర్యటించింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి,శివకుమార్ మాట్లాడుతూ.... 247 సర్వే నెంబర్లో గతంలో పాపిరెడ్డి పల్లె %హాజ%, బీసీ, కుటుంబాలకు అసైన్మెంట్ కమిటీ నందు పట్టాలు మంజూరు చేసి ఉన్నారని వాటిని సర్వే చేసి చూపకపోవడంతో లబ్ధిదారులు భూముల్లోకి వెళ్లలేకపోయారని దీన్ని అదునుగా చూసుకొని రాజకీయ పలుకుబడి కలిగిన వారు ఆక్రమించే ప్రయత్నాలు చేస్తున్నారని మూడు సంవత్సరాల క్రితం ఇదే పద్ధతుల్లో ఆక్రమించే ప్రయత్నం చేస్తే సిపిఎం పార్టీగా అప్పుడు అడ్డుకున్నామని తిరిగి ఇప్పుడు దాదాపు 100ఎకరాలకు పైబడి పేదలకు దక్కాల్సిన భూములను ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపించారు. రెండు రోజుల క్రితం యంత్రాలను పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారని వాటిని సీజ్ చేసి అక్రమదారులపై ల్యాండ్ గ్రాబలింగ్ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే ఉన్నతాధికారులు అర్హులైన పేదలకు భూములను సర్వే చేసి చూపించాలని లేనిపక్షంలో పేదలతో భూపోరాటం నిర్వహించి భూములు పంచుతామని వారు హెచ్చరించారు. ఈ పర్యటనలో సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ మండల కమిటీ సభ్యులు గోవిందస్వామి, రెబ్బా నర్సింహులు నాయకులు గురు బ్రహ్మాచారి తదితరులు

# నంద్యాలలో 'ఓజి' సినిమా సంబరాలు

**భవనాసి వాసు ఆధ్వర్యంలో భారీ కటౌట్లు ఆకర్షణ**

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**




నంద్యాల జిల్లా కేంద్రం లో బుధవారం సినీ వాతావరణాన్ని తలపించింది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తాజా చిత్రం 'ఓజి' విడుదల సందర్భంగా అభిమానులు టపాసులు కాల్చుతూ, డప్పు వాయిద్యాల మధ్య అభిమానులు ఈలలు వేస్తూ, కేరింతలతో సంబరాలు జరుపుకున్నారు. నంద్యాల జనసేన నాయకులు భవనాసి వాసు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ముఖ్య ప్రాంతాల్లో భారీ కటౌట్లు ఏర్పాటు చేయడంతో ప్రాంతమంతా పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో నాగి వెంకటేశ్వర్లు, షబ్బీర్ గబ్బర్ సింగ్, మరచు గురు బాబు, దండు మురళీకృష్ణ, కే. చంద్రశేఖర్, జి. నాగరాజు, కే. సుదర్శన్ రెడ్డి, రెడ్ రోజ్ కృష్ణ, ఎస్వీ. కృష్ణగౌడ్, వెంకటసుబ్బారెడ్డి, గుజరాతి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. కటౌట్ల వద్ద అభిమానులు హారతులు పెట్టి, పూల వర్షం కురిపించి, డప్పులు మోగిస్తూ జైకొట్టారు. ఈ సందర్భంగా మాట్లాడిన భవనాసి వాసు మాట్లాడుతూ %–"పవన్ కళ్యాణ్ కేవలం ఒక సినీ నటుడు మాత్రమే కాదు, ప్రజల కోసం కష్టపడే నిజమైన నాయకుడు. ఉప ముఖ్యమంత్రిగా ప్రజల కోసం చేస్తున్న సేవలు అద్భుతం. ఆయన ప్రజల మనసుల్లో నిలిచిపోయే జననాయకుడు. 'ఓజి' సినిమా విజయం ఖాయం. అభిమానులు అంతా దీనిని పండుగ లాగా జరుపుకోవడం గర్వకారణం" అని పేర్కొన్నారు. అభిమానులు ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ నినాదాలను గర్జిస్తూ, ఎక్కడ చూసినా జైకారాలు వినిపించాయి. సినిమా విజయంపై విశ్వాసం వ్యక్తం చేస్తూ, ఆ వేడుకలను ఉత్సాహంగా కొనసాగించారు. నంద్యాల పట్టణ వాతావరణాన్ని ఒక్కరోజు పండుగ మయం చేసిన పవన్ కళ్యాణ్ అభిమాన సంబరాలు సినీ వర్గాల్లో విశేషంగా మారాయి.

# పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయకు ఘన నివాళి అర్పించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

ఖాదీ వస్త్రాలు కొనుగోలు చేసిన కేంద్ర మంత్రికొందరు మరణించే వరకు జీవిస్తారు. కొందరు మరణించాక కూడా జీవిస్తూనే ఉంటారు. రెండో కోవకు చెందిన గొప్ప వ్యక్తి, మానవతావాది పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ. నవజ్యోల భారత మహానాయకుడు. మహెూన్నతమైన ఈ శతాబ్దపు రుషి. గొప్ప రచయిత. పాత్రికేయుడు. రాజనీతిజ్ఞుడు. ఏకాత్మతా మానవతా సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన మహెూన్నతుడు. అని శ్లాఘించారు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఖాదీ వస్త్రాలను కొనుగోలు చేశారు. అనంతరం దీన్ దయాళ్ సేవలను స్మరిస్తూ ప్రకటన విడుదల విడుదల చేశారు. ఈ దేశంలో భోజనం లేకుండా ఏ ఒక్కరూ అలమటించకూడదనే ఉద్దేశంతో అంత్యోదయ సిద్ధాంతాన్ని తీసుకొచ్చిన మహనీయుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ. అధికారమే పరమావధిగా కాకుండా సేవే లక్ష్యంగా రాజకీయాలను కొనసాగించాలని చెప్పిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. దేశ రక్షణ కోసం నిరంతరం సిద్ధంగా ఉండాలని భారత సైన్యంతోపాటు జన సంఘ్ కార్యకర్తలను కూడా పాకిస్తాన్ తో జరిగిన యుద్ధానికి పంపిన గొప్ప దేశభక్తుడు దీన దయాళ్ అని పేర్కొన్నారు.

# ముగిసిన గురు రాజా ప్రీమియర్ క్రికెట్ లీగ్ పోటీలు

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్,శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ అధ్యాపక బృందానికి గత రెండు రోజులుగా శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గురు రాజా ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు విజయవంతంగా ముగిసాయి.

బహుమతి ప్రధానోత్సవానికి నంద్యాల క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ,శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మౌలాలి రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని విజేత జట్టుకు,రన్నర్స్ జట్టుకు, వ్యక్తిగత ప్రతిభ చూపిన క్రీడాకారులకు ట్రోఫీలు, జట్టు సభ్యులకు పతకాలు అందజేసి అభినందించారు

టైటాన్స్,లెజెండ్స్,వారియర్స్ పేర్లతో మూడు జట్లుగా ఏర్పడి క్రికెట్ లీగ్ పోటీలు నిర్వహించగా,ఫైనల్ మ్యాచ్ లో లెజెండ్స్,వారియర్స్ హెూరాహెూరీగా పోటీ పడగా , వారియర్స్ జట్టు 16 పరుగుల స్వల్ప తేడాతో విజయం సాధించి గురు రాజా ప్రీమియర్ లీగ్ క్రికెట్ ట్రోఫీ కైవసం చేసుకున్నారు. వారియర్స్ జట్టు కెప్టెన్ సుబ్బారావు జట్టు సభ్యులతో కలిసి ట్రోఫీని అందుకున్నారు. లెజెండ్స్ జట్టు కెప్టెన్ షేక్షావలి రెడ్డి రన్నర్స్ ట్రోఫీ అందుకున్నారు.వ్యక్తిగత ప్రతిభకు మ్యాన్ అఫ్ ది సిరీస్ షాహిన్ షా, బెస్ట్ బ్యాట్స్ మన్ గా రాజు, బెస్ట్ ఫీల్డర్ గా చైతు, బెస్ట్ బౌలర్ గా మనోహర్ రెడ్డి, ఫైనల్స్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గోపాల్ ట్రోఫీలు,నగదు బహుమతులు అందుకున్నారు. భవిష్యత్తులో కూడా ఉపాధ్యాయుల కోసం సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తామని శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి తెలియజేశారు.

ఈ ముగింపు కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు మనోహర్ రెడ్డి,శివకుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.


# పిడుగురాళ్ల లో మొక్కలు నాటిన కూటమి నాయకులు

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, సెప్టెంబర్ 25 :**



'స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా, గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పిడుగురాళ్ల మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో చెరువు కట్ట బజారు పరిసరాలను శుభ్రం చేసి, వాకింగ్ ట్రాక్ నందు మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమములో పిడుగురాళ్ల మున్సిపల్ చైర్మన్ కొత్త చిన్న సుబ్బారావు, పట్టణ అధ్యక్షులు పిల్లి చెన్నారావు, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు పాండురంగ శీను, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అమీర్ ఆలీ, పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ తురక వీరస్వామి, గురజాల నియోజకవర్గం అధికార ప్రతినిధి వడ్డవల్లి సాంబశివరావు, మున్సిపాల్ వైస్ చైర్మన్ వున్నం ఆంజనేయులు, బీసీ సెల్ అధ్యక్షులు వల్లెపు రామకృష్ణ,13,14వార్డు ఇంచార్జి సుతారు మల్లేశ్వరరావు,13వ వార్డు బూత్ ఇంచార్జి నడికుడి వెంకటేశ్వరావు, 6వ వార్డు ఇంచార్జి బిజ్జిలి వెంకట్రావు,12వ వార్డు ఇంచార్జి మొగిలి ఏడుకొండలు,16వ వార్డు ఇంచార్జి జమ్మిశెట్టి రామకృష్ణ, 20వ వార్డు ఇంచార్జి గోళ్ళ కిరణ్, 23వ వార్డు ఇంచార్జి బత్తుల చిన్న వెంకటేశ్వర్లు, 27వ వార్డు ఇంచార్జి కుంచెపు గంగరాజు 9వ వార్డు ఇంచార్జి లెక్కల వెంకటేశ్వర్లు, 2వ వార్డు ఇంచార్జి లెక్కల విష్ణు, వివిధ సచివాలయం సిబ్బంది, మెప్మా, ఆర్పీలు,డ్వాక్రా సంఘాలు,మరియు తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చెక్కభజన కళాకారుల కమిటీ ఎన్నిక



**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

మండల కేంద్రమైన బ్రహ్మంగారిమఠంలో జరిగినటువంటి రాష్ట్ర కమిటీలో చెక్కభజన కళాకారుల కమిటీలో జిల్లా ఉపాధ్యక్షుడిగా బ్రహ్మంగారి మఠం వాస్తవ్యులు గురయ్యను ఉపాధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే మైదుకూరు నియోజకవర్గం చెక్కభజన కళాకారులకు మునెల్లి గురు ప్రసాద్ ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది. గురువులందరు కలిసి జిల్లా సలహాదారునిగా వెంకట సుధా సౌండ్ సిస్టం ప్రొఫెటర్ భాస్కర్ రెడ్డి గారిని సలహాదారునిగా ఎన్నుకోవడం జరిగింది. ఈరోజు వీరిని సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేసిన వారు ఆది జాంబవ అరుంధతి అన్నదాన సత్రం లో చైర్మన్ చలపతి గారు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నారాయణ గారు, ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి అంతోని, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు కేశవ, భజన మండలి గ్రూపు మేనేజర్ నాగిపోగు రమేష్, సోమిరెడ్డి పల్లె ఈశ్వర్, హరి, చిట్వేలి ఈశ్వర్, బాలరాజు, మల్లేష్ ,మంజులమ్మ, రవి, పెద్దన్న, రామయ్య, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వీల్ కుర్చీలు పంపిణీ

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



నంద్యాల రోటరీక్లబ్ అద్వర్యములో ఆర్.ఐ.జిల్లా 3150 సహకారముతో పిడిజి కందుకూరి శ్రీరామమూర్తి చోరవతో నంద్యాల ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కు 10000/– రూపాయల విలువచేసే రెండు వీల్ కుర్చీలు వుచితంగా పంపినీ చెయ్యడం అయినది.కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు ,న్యాయవాది ముక్కమల్ల వివేకానందరెడ్డి, కార్యదర్శి కామిని బాలకృష్ణ ,మోహనరెడ్డి,జాయింట్ సెక్రటరీ లక్క బూషణం,ఖండే హరినాథ్ తదితరులుపాల్గొన్నారు

# సిద్దిపేటలో మద్యం షాపులకు డ్రా నిర్వహించిన జిల్లా కలెక్టర్ కె. హైమావతి

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



జిల్లాలో మద్యం షాపుల నిర్వహణకు ఎస్సీ మరియు బిసి గౌడ కులస్తుల రిజర్వేషన్ ఎంపిక కొరకు గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హల్ లో 5 జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆధ్వర్యంలో వీడియోగ్రఫీ మధ్య జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ మరియు బీసీ అభివృద్ధి శాఖల అధికారుల సమక్షంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ వారు డ్రా నిర్వహించారు. జిల్లాలో మొత్తం 93 మద్యం దుకాణాలు ఉండగా వాటిలో 9 ఎస్సీ సామాజిక వర్గానికి మరియు 16 గౌడ కులాలకు లాటరీ ద్వారా షాపులను ఎంపిక చేసి వాటి ఆమోదానికి రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ కు పంపిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటిండెంట్ శ్రీనివాసమూర్తి, జిల్లా ఎస్సీ అభివృద్ధిశాఖ అధికారి కవిత, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి సయ్యద్ రఫీ మరియు ఎక్సైజ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొలిమిగుండ్లలో శ్రమదానం...

**కొలిమిగుండ్ల సెప్టెంబర్ 25 (ఉదయం న్యూస్)**



కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక సంత మార్కెట్ లో గురువారం నాడు స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్, అనే శ్రమదానం కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి, చంద్రమౌళి, గ్రామపంచాయతీ కార్యదర్శి ఉదయ్ కుమార్ పాల్గొన్నారు. సంత మార్కెట్లో అధికారులు గ్రామపంచాయతీ సిబ్బంది కలిసి పొరకలు చేత పట్టుకొని చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలలో చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రత పాటించాలని అలాంటిప్పుడే వ్యాధులు రాకుండా దూరంగా ఉంటాయని ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి తెలిపారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# కాత్యాయని దేవికు ప్రత్యేక పూజలు



**4వ రోజు వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక హెూమాలను నిర్వహించిన భక్తులు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**

తుగ్గలి మండల పరిధిలోని గల గిరిగెట్ల గ్రామం నందు దేవి శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా 4వ రోజున కాత్యాయని దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.గురువారం రోజున గిరిగెట్ల గ్రామంలోని బసవేశ్వర దేవాలయం నందు దేవీ నవరాత్రుల ఉత్సవాలను మఠం గిరిబసవరాజు స్వామి ఆధ్వర్యంలో మఠం శంకర స్వామి,మఠం సతీష్ శర్మ లు కాత్యాయని దేవికు నూతన వస్త్రాలను ధరింపజేసి,ప్రత్యేక పూలతో అలంకరించి అమ్మవారుకు కుంకుమార్చనలను నిర్వహించారు.అనంతరం అమ్మవారికి ధూప దీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు కాత్యాయని దేవి ప్రసాదాన్ని వితరణ చేశారు.అనంతరం పంచభూతాల సాక్షిగా కాత్యాయని దేవి మంత్రోచ్చారణతో భక్తులకు ప్రత్యేక హెూమాలను నిర్వహించారు.అనంతరం వేద పండితులు మాట్లాడుతూ దేవీ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని,ప్రతిరోజు అమ్మవారు వివిధ రూపాలలో భక్తులకు దర్శనమిస్తున్నారని వారు తెలియజేశారు.ఆసక్తిగల భక్తులు దేవీ నవరాత్రి ఉత్సవాలలో పాలుపంచుకోవచ్చని వారు తెలియజేశారు.అమ్మవారి కృపా కటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో,మంచి పాడిపంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలని హెూమాలను నిర్వహిస్తున్నట్లు అర్చకులు మఠం శంకర స్వామి,సతీష్ శర్మ లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్వా రంగానికి తూట్లు పొడుస్తున్న నరేంద్ర మోడీ, చంద్రబాబు సర్కార్

## సంక్షోభంలో ఆక్వా రంగాన్ని పట్టించుకోని మోడీ చంద్రబాబు ప్రభుత్వం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




భారతదేశానికి భారీ మొత్తంలో విదేశీ మారకద్రవ్యాన్ని అందిస్తున్న ఆక్వా రంగం ప్రస్తుతం సంక్షోభంలో పడిందని ఆక్వా రంగాన్ని కాపాడడంలో కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆక్వారంగానికి తూర్పు పొడుస్తున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ లిమిటేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ చంద్రశేఖర్ జిల్లా కమిటీ సభ్యులు కే జగయ్య అన్నారు

గురువారం రొయ్యలు చాపలు మత్స్యకారుల సమస్యలపై స్థానిక భగత్ సింగ్ నగర్ ఆ పార్టీ కార్యాలయం నందు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి భారీ మొత్తంలో విదేశీ మారకద్రవ్యాన్ని అందిస్తున్న ఆక్వా రంగం ప్రస్తుత సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొంటుందని ముఖ్యంగా అమెరికా ట్రంప్ సర్కార్ ప్రతికార సుంకాల ప్రభావం వల్ల ఆక్వా రంగంపై తీవ్ర స్థాయిలో చూపిస్తుందని ఆది నుంచి పెద్ద మొత్తంలో రొయ్యలను అమెరికాకు భారతదేశం నుండి భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ నుండి రికార్డ్ స్థాయిలో ఎగుమతులు జరుగుతున్నాయని ప్రభుత్వ గణాంకాల ప్రకారం గత సంవత్సరంలో 62 వేల కోట్ల రూపాయల మేర ఎగుమతులు జరిగితే అందులో 45 శాతం వరకు కేవలం ఆక్వా రంగం నుంచి రొయ్యల వాటా ఉందని వారన్నారు మన దేశం నుంచి 17 లక్షల మెట్రిక్ టన్నుల రొయ్యలు ఉత్పత్తి చేస్తే కేవలం ఆంధ్రప్రదేశ్ నుంచే సుమారు 11 లక్షల మెట్రిక్ టన్నులు ఎగుమతి అయ్యాయని ఈ రంగంపై ఆధారపడి రాష్ట్రంలో ప్రత్యక్షంగా సుమారు 15 లక్షల మంది రైతుల ఆధారపడి ఉన్నారని పరోక్షంగా మరో 25 లక్షల మంది ఆక్వా రంగం నుంచి వివిధ స్థాయిలో ఉపాధి పొందుతున్నారని ఇంతటి ప్రాధాన్యత ఉన్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆశించిన మేరకు ఆక్వా రైతులకు సహాయం అందడం లేదని వారు ఆరోపించారు ప్రకృతి వైపత్యాలు వచ్చిన వైరస్ సోకిన ఆక్వా రైతులు పెద్ద మొత్తంలో నష్టపోతున్నారని మన దేశ ఆక్వా రంగంలో నువ్వు వేస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రధాన పాత్ర పోషిస్తుందని ఈ రంగంపై ఆధారపడి మన రాష్ట్రంలో ప్రత్యక్షంగా 15 లక్షల మంది ఉపాధి పొందగా పరోక్షంగా 20 లక్షల కుటుంబాలు జీవిస్తున్నాయని మన దేశ ఆక్వా ఎగుమతులకు ఎంతకాలం అమెరికా ప్రధాన కేంద్రంగా ఉంటుందని ఇటీవల ట్రంప్ విధించిన దిగుమతి సుంకాల దెబ్బతో ఈ రంగం తీవ్రంగా ప్రభావితం చూపుతుందని ఆక్వా ఎగుమతుల పరంగా అమెరికాపై ఎక్కువగా ఆధారపడటం ప్రత్యామ్నాయ మార్గాలపై మన ప్రభుత్వాలు ముందస్తుగా దృష్టి సారించకపోవడం అర్ధాంతరంగా విదేశీ మార్కెట్లో ఉత్పత్తుల వినియోగంపై బుద్ధిపూర్వకంగా నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడం వంటి అనేక కారణాలతో నేడు ఏపీలో ఆకాశసంగం ఎదుర్కొంటున్న అయోమయ ఆందోళణ కరంగా పరిస్థితులకు ప్రత్యక్షంగానూ, పరోక్షంగాను కారణం అవుతున్నాయి అన్నారు మన దేశ చాపల ఉత్పత్తిలోనూ ఒక ఆంధ్రప్రదేశ్

మాత్రమే దాదాపు మూడోవంతు ఉత్పత్తిని సాధిస్తూ రాష్ట్రంలోని వివిధ జిల్లాల మొత్తంగా 5.72.0.65 ఎకరాలలో చాపల చెరువులు విస్తరించి ఉన్నాయని రెండు లక్షల ఎకరాల లో సాంప్రదాయ నీటి వనరుల నుండి చేపలు రొయ్యలు సాగు చేస్తున్న లక్షలాదిమంది మత్స్యకారులు ఉన్నారని అయితే వారి ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం గోరంగా వైఫల్యం చెందిందని వారన్నారు తక్షణమే ఆక్వారంగానికి నిధులు కేటాయించి చేపలు రొయ్యల వృత్తిలో ఉన్నటువంటి మత్స్యకారులకు బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు మత్స్యకారుల సంఘం నాయకులు చాపల సుబ్బయ్య పాండు, పోలయ్య, చెన్నయ్య, చంద్రయ్య, లక్ష్మయ్య, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ ఏరియా కమిటీ సభ్యులు జయరామరాజు, విజయరావు, చంద్రపాల్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు

# సాగర్ బాబు కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలి

**పిడుగురాళ్లలో వామపక్ష, ప్రజాసంఘాల నిరసన**

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, సెప్టెంబర్ 25 :**



పిడుగురాళ్ల తహసిల్దార్ కార్యాలయం వద్ద విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి సాగరబాబు కుటుంబం బలైందని, అతని పోరాటానికి మద్దతుగా, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. అనంతరం అధికారులకు మెమోరాండం ఇవ్వడం జరిగింది. గురువారం పిడుగురాళ్ల తహసిల్దారు ఆఫీస్ వద్ద మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి వర్ల సాగర్ బాబుకి విద్యుత్ అధికారులు మోసం చేయడాన్ని నిరసిస్తూ గత 13 రోజుల నుండి నకరికల్లు మండలం చేజర్లలో నిరవధిక నిరాహార దీక్షలు చేస్తున్నాడని దానికి మద్దతుగా బుధవారం తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ, కారంపూడి మండలం పెదకోదమగుండ్ల గ్రామంలో రెండు సంవత్సరాల క్రితం వెంకటేశ్వర స్వామి రథోత్సవం జరుగుతుంటే 11 కేవీ విద్యుత్ తీగలు అడ్డుగా ఉన్నయని వాటిని తొలగించాలని ప్రైవేటుగా కరెంటు పనులు చేసుకుని జీవిస్తున్నటువంటి సాగర్ బాబుని బలవంతంగా స్థంభంపై ఎక్కించి కరెంటు కనెక్షన్ ఆపకుండా ఉండడంతో షాక్ కొట్టి స్తంభం పై నుండి కిందపడి కాళ్ళు చేతులు కోల్పోయి వికలాంగుడిగా మారాడు అని అన్నారు. ఈ స్థితికి కారణమైన విద్యుత్ శాఖ లైన్మెన్ యం. వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ లైన్మెన్ పరబ్రహ్మచారి, లైన్ ఇన్స్పెక్టర్, ఏఇ లపై చర్యలు తీసుకోవాలని వివిధ రకాల అధికారులకు తెలియజేసి, చివరకు బాధిత కుటుంబం తన అత్తమామల ఊరైన చేజర్లలో దీక్షలు చేస్తున్నారని, విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకొని దళితుడైన సాగర బాబుకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శీను, సిపిఐ మండల కార్యదర్శి బాలయ్య, ఎం సి పి ఐ జిల్లా కార్యదర్శి ఓర్స్ కృష్ణ, అంబేద్కర్ ప్రచార సమితి అధ్యక్షుడు దేగల అబ్రహం, మాల మహానాడు గోదా బాల, కే కుమార్ ఆర్టి ఐ, పిడిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె. శ్రీనివాసరావు, పిడియం జిల్లా అధ్యక్షులు షేక్ మస్తాన్వలి, ప్రసాదు, మాల మహానాడు మహిళా నాయకురాలు చిట్టిమల్ల మేరీ, జి కీర్తన, ఎస్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యశాలల ప్రైవేటీకరణ రద్దు చేయాలి. సిపిఎం డిమాండ్

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



రాష్ట్ర ప్రభుత్వము వైద్య కళాశాలల ప్రైవేటీకరణను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ప్రభుత్వం ఆధీనంలోనే వాటిని నిర్మించి నిర్వహించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి యేసు రత్నం సిపిఎం పార్టీ కొత్తపల్లి మండల కార్యదర్శి ఎన్ స్వాములు మండల నాయకులు సంజీవ రాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యా వైద్యము ప్రభుత్వ రంగంలోనే ఉండాలని ఇప్పటికే సాధారణ విద్యలో 50 శాతానికి పైగా ప్రైవేటుపరం అయిందని వారు అన్నారు వైద్య విద్య పేద విద్యార్థులకు అందనంత దూరానికి వెళుతుందని ఇప్పటికే వైద్యము పేదలకు అందుబాటులో లేకుండా పోయింది. ఆరోగ్యశ్రీని కూడా ప్రైవేటు పరం చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలో ఉన్న పది వైద్య కళాశాలలకు అదనంగా మరో 17 వైద్య కళాశాలను కేంద్ర ప్రభుత్వం కేటాయించినట్లు చెప్పారు వీటిలో పది కళాశాలలను పిపిపి విధానంలో చేపట్టాలని ఇటీవల మంత్రి వర్గంతీర్మానించడం జరిగినది దీనివల్ల వైద్య కళాశాలలో సీట్లు పేద మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటులో ఉండమన్నారు కళాశాలలతో పాటు అనుబంధంగా నిర్వహించే ఆసుపత్రులు ప్రైవేటు పరం అవడంతో పేదలకు ఉచిత వైద్యం అందే అవకాశం లేదని వారు అన్నారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల భవిష్యత్తులో పేద విద్యార్థులకు వైద్య విద్య అందె అవకాశం లేదని కొత్తగా మంజూరైన వైద్య కళాశాల నిర్మాణం అయ్యే ఖర్చు 60 శాతం కేంద్రమే భరిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం కేవలం 40 శాతం మాత్రమే ఖర్చు చేయాల్సి ఉందన్నారు. ఈ మాత్రం కూడా రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయలేదా పేదల ఆరోగ్యం కోసం వైద్య విద్య కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు ఈరోజు సర్వం ప్రైవేటుపరం చేయడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని

ఈ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసమా పెట్టుబడిదారులు కాంట్రాక్టర్ల సంక్షేమం కోసం పనిచేస్తుందా అని వారన్నారు ప్రజా పాలన అంటే ప్రజలపై భారాలు

వేయకుండా ధరలు పెరగకుండా పేదలకు మధ్యతరగతి ప్రజలకు విద్యను, వైద్యాన్ని ప్రభుత్వం ఆధీనంలో ఉంచుకుంటూ వారికి సేవ చేయడమే అన్నారు. కానీ ఈరోజు రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం పేదలకు మధ్యతరగతి ప్రజలకు అణగారిన వర్గాలకు వైద్యం విద్యను దూరం చేస్తుందని వెంటనే ఈ విధానాన్ని మార్చుకోవాలని లేకపోతే భవిష్యత్తులో ఈ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందని వారు అన్నారు.

# కడప ఇంచార్జ్ మేయర్ ముంతాజ్ బేగం



**బద్వేలు ఉదయం ప్రతినిధి**

కడప ఇన్‌ఛార్జి మేయర్‌గా ముంతాజ్ బేగంకు బాధ్యతలు అప్పగింత.డిప్యూటీ మేయర్‌గా ఉన్న ముంతాజ్ బేగంకు ఇన్‌ఛార్జి మేయర్ బాధ్యతులు.ముంతాజ్ బేగంకు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర మున్సిపల్ శాఖ ఉత్తర్వులు.



# కోవిడ్‌లో తల్లిదండ్రులు కోల్పోయిన అనాథ పిల్లలకు మిషన్ వాత్సల్య అండ

**నంద్యాల, ప్రతినిధి ఉదయం న్యూస్**

కోవిడ్ మహమ్మారి కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన నిరుపేద పిల్లలకు భరోసా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం కేర్ ఫర్ చిల్డ్రన్ రాష్ట్ర ప్రభుత్వం మిషన్ వాత్సల్య కార్యక్రమాలను అమలు చేస్తోందని, బాధితుల సాధికారత కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మిషన్ వాత్సల్య స్కీం ప్రధానమంత్రి పౌర సహాయం మరియు అత్యవసర పరిస్థితులలో ఉపశమనం నిధి కింద ఆర్థిక సహాయాన్ని పొందిన బాధిత పిల్లలు మరియు వారి సంరక్షకులతో కలెక్టర్ ముఖాముఖి నిర్వహించారు. స్త్రీ %-% శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిణి లీలావతి, జిల్లా బాలల సంరక్షణ అధికారి స్వప్న ప్రియదర్శిని కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో కోవిడ్ మహమ్మారి కారణంగా తల్లిదండ్రులు ఇరువురిని కోల్పోయిన 9 మంది పిల్లలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తోందని, వీరికి ఒక్కొక్కరికి కేంద్ర ప్రభుత్వం నుండి రూ.10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ.10 లక్షలు, కలిపి మొత్తం రూ.20 లక్షల ఆర్థిక సహాయం అందజేయబడిందని తెలిపారు. బాధిత పిల్లల ఆరోగ్యం, విద్య, భవిష్యత్ సాధికారత కోసం మిషన్ వాత్సల్య పథకం కింద ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. తల్లిదండ్రులను కోల్పోవడం అనితరసాధ్య లోటు అయినప్పటికీ, కష్టాలను అధిగమించి విద్యలో రాణిస్తే మెరుగైన భవిష్యత్తు సాధ్యమవుతుందని పిల్లలకు ధైర్యం నూరిపోశారు.ఇకపై పిల్లలకు ఎటువంటి సమస్యలు ఎదురైనా జిల్లా బాలల సంరక్షణ విభాగం లేదా ఐసిడిఎస్ అధికారులను సంప్రదించాలని సూచించారు. బాధితుల కోసం ప్రభుత్వం అందించే అన్ని వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, సమాజంలో నిలదొక్కుకొని మంచి ప్రయోజకులుగా ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.లితల్లిదండ్రులు లేని అనాథ పిల్లలను ఆదుకోవడంలో ఎంతో సంతృప్తి %-% జిల్లా కలెక్టర్లికోవిడ్ మహమ్మారి కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ పిల్లలను ఆదుకోవడంలో ఎంతో సంతృప్తి కలుగుతోందని కలెక్టర్ తెలిపారు. నందికొట్కూరు మండలం వడ్డేమాను గ్రామానికి చెందిన పి.రాజుకు రూ.1.50 లక్షల విలువైన వీడియో కెమెరా, గృహ నిర్మాణ పథకం కింద ఇల్లు నిర్మించుకునేందుకు నిధులు మంజూరు చేస్తామన్నారు. శ్రీశైలం మండలం సున్నిపెంట గ్రామానికి చెందిన ఎస్. సబి సుల్తానా బి.ఫార్మసీ చదువుతున్నదని వివరించగా, ఆమె విద్య కొనసాగించేందుకు ఆర్థిక సహాయం అందిస్తామని కలెక్టర్ తెలిపారు. పాణ్యం మండలం బలపనూరు గ్రామానికి చెందిన సుప్రియ, సూర్యలక్ష్మిలకు గృహ నిర్మాణ నిధులు మంజూరు చేస్తామని, ఆత్మకూరు మండలం నల్లకాల్వ గ్రామానికి చెందిన ఎస్. సౌమ్యకు డిగ్రీ పూర్తి చేసుకునేందుకు పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అలాగే మహేష్, మధుసూదన్, వంశీకృష్ణ, ఓబులేసు మొత్తం 9 మంది పిల్లలను పేరుపేరునా పిలిచి వారి పరిస్థితులను తెలుసుకున్న కలెక్టర్, మీకు ఎటువంటి సహాయం అవసరమైనా ఎప్పుడైనా కలెక్టర్ ను సంప్రదించవచ్చన్నారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని కలెక్టర్ భరోసా ఇచ్చారు.

# పారిశుద్ధ్య నిర్వహణ ప్రతి ఒక్కరిబాధ్యత

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస**



పారిశుద్ధ్య నిర్వహణ ప్రతి ఒక్కరి బాధ్యతని వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్త బుట్టలోనే వేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ పేర్కొన్నారు.

గురువారం నంద్యాల కలెక్టరేట్ ఆవరణంలో స్వచ్ఛతహి సేవ-2025 లో భాగంగా "ఏక్ దిన్.. ఏక్ గంట.. ఏక్ సాత్ స్వచ్ఛత కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, కలెక్టరేట్ సిబ్బందితో కలిసి చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ.... పరిసరాల పరిశుభ్రతతో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని మన చుట్టూ పక్కల ఉన్న చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించి పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కలెక్టరేట్లో ని ప్రతి కార్యాలయంలో ఎప్పటికప్పుడు చెత్తాచెదారం తొలగించుకుని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గ్రామాలలో కొంతమంది తమ ఇళ్ల పరిసర ప్రాంతాలలో చెత్త దిబ్బలు ఏర్పాటు చేసుకుంటారని అలా చేయడం వల్ల దోమలు వృద్ధి చెంది డెంగు, మలేరియా వంటి వ్యాధులు ప్రభలే అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో అంటురోగాలు ప్రబలకుండా నివాస ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులు కూడా పరిసరాల పరిశుభ్రత పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. పట్టణంలోని పాఠశాలలు, మసీదులు, చర్చిల వద్ద మెరుగైన పారిశుధ్యం ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాము నాయక్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాహనమిత్ర దరఖాస్తు గడువు పొడిగించాలి.

**ఉదయం న్యూస్: దేవనకొండ సెప్టెంబర్ 25**




ఆటో కార్మికులకు వర్తింపజేసే వాహన మిత్ర దరఖాస్తు గడువు తేదీని పొడగించాలని, ఆటో రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఏం. నరసరావు, ఆటో వర్కర్స్ యూనియన్ మండల గౌరవ అధ్యక్షులు రాజన్న, ఆటో యూనియన్ మండల నాయకులు ఏ. మల్లికార్జున లు డిమాండ్ చేశారు. గురువారం ఆటో వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఆటో కార్మికులతో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేయడం వల్ల వ్యాప్తంగా ఆటో, రవాణా రంగంపై ఆధారపడి బ్రతుకుతున్న లక్షలాదిమంది ఆటో కార్మికుల జీవితాలు అగమ్య గోచర స్థితిలో ఉన్నాయన్నారు. ఆటో కార్మికుల జీవనం దుర్భరమైన స్థితిలో ఉన్నదన్నారు. ఇప్పటివరకు పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరల కారణంగా ఆటో కార్మికులు ఎలాంటి భద్రత లేని జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల భద్రత కోసం ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపించి, ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు.ఆటో కార్మికులకు వాహన మిత్ర దరఖాస్తు గడువు తేదీని పొడిగించాలన్నారు.స్త్రీ శక్తి పథకం అమలు ద్వారా ఉపాధి కోల్పోయిన ఆటో, రవాణా రంగ కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపించాలన్నారు.ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలను జిఎస్టి పరిధిలోకి తీసుకు రావాలన్నారు.ప్రతినెలా ఆటో కార్మికులకు జీవన భృతి కింద 5,000 రూపాయలు గౌరవ వేతనం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి భాస్కర్, ఆటో కార్మికులు వెంకటేష్, ప్రభు దాస్, చాంద్, రాజు, నరేష్ , రవి, తిక్కయ్య, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించండి



**నంద్యాల, ప్రతినిధి ఉదయం న్యూస్**


స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందిం చేందుకు రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ పేర్కొన్నారు.బుధవారం జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ తమ ఛాంబర్ లో ఓటర్ల జాబితా రూపకల్పనపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్ మాట్లాడుతూ... స్వచ్ఛమైన తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహాయ సహకారాలు అందజేయాలన్నారు. ఓటర్ల జాబితాలో చనిపోయిన ఓటర్లు, మార్పులు, చేర్పులు, బూతు స్థాయి ఏజెంట్లతో పరిశీలించుకుని అభ్యంతరాలు ఉంటే ఈఆర్ఓ, ఏఆర్ఓలకు తెలియజేయాలని డిఆర్ఓ తెలిపారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పోలింగ్ బూతులలో మౌలిక వసతుల సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో టిడిపి, వైయస్సార్సీపి, కాంగ్రెస్ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ ఏవో శుభాకర్, ఎన్నికల విభాగపు డిప్యూటీ తాసిల్దార్ మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి మండలంలోRARS శాస్త్రవేత్తలు పంటల పరిశీలన ,రైతులకు సాంకేతిక సూచనలు

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా పంటల పరిస్థితిని పరిశీలించడానికి నేడు RARSకొత్తపల్లి మండలంలో క్షేత్ర పర్యటన నిర్వహించబడింది.RARS శాస్త్రవేత్తలు రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి, పంటల పరిస్థితిని సమీక్షించి, అవసరమైన సాంకేతిక సూచనలు అందజేశారు. వర్షాల ప్రభావం వల్ల కలిగే నష్టాలను తగ్గించుకోవడం కోసం పంటల నిర్వహణ పద్ధతులను వివరించారు. ఈ సందర్భంగా వరి, మొక్కజొన్న, మినుము, పత్తి పంటలను పరిశీలించారు.పరిశీలనలో కొన్ని పొలాలలో వరి పంటలో ఆకు ఎండు తెగులును గమనించడం జరిగింది. ఈ తెగులు మరింతగా వ్యాప్తి చెందకుండా నియంత్రించేందుకు రైతులకు ప్లాంటొమైసిన్ ఏ 200 గ్రాములు ం కాపర్ హైడ్రాక్సైడ్ ఏ 400 గ్రాములు ఒక ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు.వర్షాల వలన నీరు అధికంగా నిలుచున్న చోట కాలువల ద్వారా నీటిని బయటికి పంపించి తక్షణ పోషక యాజమాన్యంలో భాగంగా 19:19:19 మందుని లీటరు నీటికి 5 నుండి 10 గ్రాములు పిచికారి చేసుకోవాలని రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఏర్.ఎస్. నంద్యాల నుండి శాస్త్రవేత్తలు డా. ఎస్. బాలాజీ నాయక్, డా. వెంకటరమణ, డా. రవి ప్రకాష్ రెడ్డి, కొత్తపల్లి మండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం, గ్రామ వ్యవసాయ సహాయకులు (%VAAs%) మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రూ.24 లక్షలు ఇంటి పన్ను బకాయి పడిన జనసేన ఎమ్మెల్యే!.



## డబ్బులు కట్టాలంటూ మీటింగ్‌లోనే అడిగిన సర్పంచ్..

విజయనగరం: జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే లోకం మాధవి వార్తల్లో నిలిచారు. జనసేన ఎమ్మెల్యే లోకం మాధవి 24 లక్షల రూపాయలు ఇంటి పన్ను బకాయిపడ్డారంటూ వీడియో వైరల్ కావటం చర్చనీయాంశమైంది.లోకం మాధవిని ఇంటి పన్ను బకాయి చెల్లించాలంటూ సర్పంచ్ కోరడం ఆసక్తికరంగా మారింది. విజయనగరం జిల్లా భోగాపురం మండలం ముంజేరు సర్పంచ్ పూడి నూకరాజు.. రూ.24 లక్షలు ఇంటి పన్ను బకాయిలు చెల్లించాలంటూ మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే లోకం మాధవిని కోరారు. ఇంటి పన్ను బకాయి రూ.24 లక్షలు కడితే పంచాయతీలో అభివృద్ధి పనులు చేసే అవకాశం ఉంటుందని.. తక్షణమే ఇంటి పన్ను చెల్లించి సహకరించాలని సర్పంచ్ ఎమ్మెల్యేను కోరారు.

ఎంపీపీ ఉప్పాడ అనూషారెడ్డి అధ్యక్షతన భోగాపురం మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఇంటి పన్ను బకాయిలు చెల్లించాలంటూ ఎమ్మెల్యేను సర్పంచ్ కోరటం ప్రాధాన్యం సంతరించుకుంది. తాను గతంలో ఎప్పుడూ బకాయిలు పడలేదని.. దీనిని కూడా చెల్లిస్తానని ఎమ్మెల్యే చెప్పినట్లు తెలిసింది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

మరోవైపు లోకం మాధవి ఆస్తులకు సంబంధించి ఏపీ ఎన్నికల సమయంలో పెద్దఎత్తున చర్చ జరిగిన సంగతి తెలిసిందే . ఎన్నికల అఫిడవిట్‌లో తనకు రూ.894 కోట్ల మేరకు ఆస్తులు ఉన్నట్లు లోకం మాధవి పేర్కొనటం అప్పట్లో చర్చనీయాంశమైంది. మిరాకిల్ అనే సాఫ్ట్‌వేర్ కంపెనీతో పాటుగా.. విద్యా సంస్థలు, భూములు, బ్యాంక్ డిపాజిట్లు, నగదు రూపంలో ఆస్తులు ఉన్నట్లు లోకం మాధవి తన అపిడవిట్‌లో పేర్కొన్నారు.బ్యాంకులో రూ.4.41 కోట్లు, తన వద్ద రూ. 1.15 లక్షలు నగదు ఉన్నట్లు అప్పట్లో తెలిపారు. మొత్తంగా చరాస్తులు రూ.856.57 కోట్లు, స్థిరాస్తులు రూ.15.70 కోట్లు ఉన్నట్లు ఎన్నికల అఫిడవిట్లో వెల్లడించారు. అప్పులు రూ.2.69 కోట్లు ఉన్నట్లుగా పేర్కొన్నారు.

మరోవైపు లోకం నాగ మాధవి జనసేన పార్టీ ద్వారా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. 2019 ఎన్నికల్లో జనసేన పార్టీ తరుపున నెల్లిమర్ల నియోజకవర్గం నుంచి పోటీ చేసి మూడో స్థానంలో నిలిచారు. 2024 ఎన్నికల నాటికి జనసేన, టీడీపీ, బీజేపీ పొత్తుల్లో భాగంగా ఈ స్థానం జనసేనకు వెళ్లింది. దీంతో జనసేన అభ్యర్థిగా పోటీ చేసిన లోకం మాధవి సమీప వైసీపీ అభ్యర్థి అప్పలనాయుడుపై 39,720 ఓట్ల మెజారిటీతో గెలుపొంది తొలిసారిగా శాసనసభలోకి అడుగుపెట్టారు.

## చేనేతలకు పండగే.. ఏకంగా 90శాతం రాయితీ..

ఆంధ్రప్రదేశ్: ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. చేనేతలకు అడంగా నిలిచేందుకు మెగా క్లస్టర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. శ్రీసత్యసాయ జిల్లా ధర్మవరంలో రూ.35 కోట్లతో మెగా క్లస్టర్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కేంద్రం దీనికి సహకారం అందించనుంది. ఈ క్లస్టర్ ఏర్పాటుతో చేనేత మగ్గాలు నేస్తున్న 10,200 మందికి లబ్ధి చేకూరనుంది. క్లస్టర్ ఏర్పాటు కోసం వ్యవసాయ మార్కెట్ యార్డులో పది ఎకరాల స్థలాన్ని గుర్తించారు. చేనేతల 20 ఏళ్ల ప్రయత్నాలు ఇప్పుడు ఫలిస్తున్నాయి.



ధర్మవరంలో మెగా క్లస్టర్ ఏర్పాటు చేయడానికి డీపీఆర్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించి కేంద్రానికి పంపింది. చేనేత, జౌళి శాఖ అధికారులు 10,200 మంది చేనేత కార్మికులను గుర్తించారు. వారి వివరాలను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు అందజేశారు. క్లస్టర్ ఏర్పాటు కోసం ధర్మవరం వ్యవసాయ మార్కెట్ యార్డులో పది ఎకరాల స్థలాన్ని ఎంపిక చేశారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి కోసం పంపారు. అనుమతులు త్వరగా వచ్చేలా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఢిల్లీలో ప్రయత్నాలు చేశారు. చేనేత కార్మికుల 20 ఏళ్ల కల కూటమి ప్రభుత్వంలో నెరవేరబోతోంది అంటున్నారు. ధర్మవరంలో రూ.5 కోట్లతో మెగా క్లస్టర్ భవన నిర్మాణం జరగనుంది. ఇక్కడ కార్మికులకు నైపుణ్య శిక్షణ ఇస్తారు.. శిక్షణ పొందిన వారికి 90 శాతం రాయితీతో పరికరాలు ఇస్తారు. డిజిటల్ స్టూడియోను కూడా ఏర్పాటు చేస్తారు. చేనేత డిజైనర్లు తయారు చేసిన డిజైన్లు ఇక్కడ అందుబాటులో ఉంటాయి.

టాస్క్ ఇచ్చిన చంద్రబాబు.. మూడు గంటల్లో చేసి చూపిన మాచర్ల ప్రజలు అంతేకాదు పట్టుచీరలపై డిజైన్లు వేయడానికి శిక్షణ ఇస్తారు. క్లస్టర్ ఆవరణలోనే సామూహిక షెడ్లు కడతారు. క్లస్టర్ దగ్గరే అందరూ కలిసి పనిచేయొచ్చు. చేనేత కార్మికులకు అవగాహన కల్పించడానికి చేనేత, జౌళిశాఖ అధికారులు తమిళనాడులోని కంచిలో ఉన్న మెగా క్లస్టర్‌కు ధర్మవరం కార్మికులను తీసుకెళ్లారు. మెగా క్లస్టర్‌లో చేనేత కార్మికులకు శిక్షణ ఇస్తారు. శిక్షణ తర్వాత వారికి పనిముట్లు అందిస్తారు. వాటిపై 90 శాతం రాయితీతో చాలా తక్కువ ధరకే పనిముట్లు వస్తాయి. షెడ్లు కడతారు. 90శాతం రాయితీతో పరికరాలు ఇస్తే చాలా ఉపయోగంగా ఉంటుంది చేనేతలు చెబుతున్నారు.

## రైళ్లు వెళ్లేందుకు పొడవైన సొరంగం..



ఆంధ్రప్రదేశ్: కొత్త రైల్వే లైన్‌లో రైళ్ల రాకపోకల కోసం సొరంగం నిర్మించారు. దక్షిణాదిలో తొలిసారిగా ఏకంగా 7.5 కి.మీ. రైల్వే సొరంగం తవ్వారు. నెల్లూరు, అన్నమయ్య జిల్లాల సరిహద్దుల్లో అతి పొడవైన రైల్వే సొరంగం ఉంది. ఓబులవారిపల్లె నుంచి కృష్ణపట్నం వరకు 113 కి.మీ రైల్వే లైన్‌ను సరకు రవాణా రైళ్ల కోసం నిర్మించారు.. దీనికి రూ.2 వేల కోట్లు ఖర్చు చేశారు. 2019 సెప్టెంబర్ 1న అప్పటి ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఈ రైలు మార్గాన్ని దేశానికి అంకితం చేశారు. త్వరలోనే ప్యాసింజరు రైళ్లను కూడా నడపడానికి ప్రణాళికలు చేస్తున్నారు. ఈ రైల్వే లైన్ కోసం చిట్వేలి, రాపూర్ మండలాల్లోని వెలుగొండ అడవుల్లో చెర్లోపల్లి దగ్గర 7.5 కిలోమీటర్ల సొరంగ మార్గాన్ని నిర్మించారు. దీనికి రూ.470 కోట్లు ఖర్చు అయింది. ఈ మార్గంలో రోడ్లు, చెరువులు, కుంటలు, వంకలు దాటడానికి 15 పెద్ద వంతెనలు, 120 చిన్న వంతెనలు కట్టవలసి వచ్చింది. ఈ ప్రాజెక్టు మొత్తం విలువ రూ.2 వేల కోట్లు. 2019లో అప్పటి ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు దీనిని జాతికి అంకితం చేశారు. అయితే ఈ రూట్‌లో ప్యాసింజర్ రైళ్లు కూడా త్వరలో నడుస్తాయి.

నెల్లూరు జిల్లాలో కృష్ణపట్నం–ఓబులవారిపల్లె రైల్వే లైన్ డీజిల్ ఇంజిన్లతో నడిచే గూడ్స్ రైలు ప్రయాణిస్తున్నాయి. 2019 నుంచి రైళ్లు పట్టాలెక్కాయి. ముందుగా కృష్ణపట్నం–ఓబులవారిపల్లె రైల్వే లైన్‌లో డీజిల్ ట్రాక్షన్ సక్సెస్ అయింది. మొదటగా పోర్టు నుంచి 40 బోగీలతో గూడ్స్ రైలు బయలుదేరింది. కృష్ణపట్నం పోర్ట్ కంపెనీ, మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, రైల్వే మంత్రిత్వ శాఖ కలిసి ఒక రైల్వే ప్రాజెక్టును పూర్తి చేశాయి. ఈ ప్రాజెక్టును 2002లో వాజపేయి ప్రభుత్వంలో వెంకయ్యనాయుడు ప్రతిపాదించారు. దీనికి 2004లో అనుమతులు లభించాయి. 94.7 కిలోమీటర్ల మేర రూ.1900 కోట్ల వ్యయంతో రైల్వే లైన్ నిర్మాణం జరిగింది. 2019 ఫిబ్రవరి 21న ఈ లైన్‌ను ప్రారంభించారు. రాయలసీమ, కోస్తా ప్రాంతాలను కలుపుతూ కడప జిల్లాలోని ఓబులవారిపాలెం వైపు వెలుగొండలో ఈ టన్నెల్ ఉంది. ఈ రైల్వే లైన్ ద్వారా ముడి సరుకు రవాణాతో పాటు ప్యాసింజర్ రైళ్లు కూడా నడుస్తాయి.

## చదివింది ఇంటర్.. బెట్టింగ్ యాప్ తయారీ

చిత్తూరు: జిల్లాకు చెందిన చందు అనే యువకుడు బెట్టింగ్ యాప్ ద్వారా కోట్లు సంపాదించి అడ్డంగా దొరికిపోయాడు. ఇంటర్ చదివిన చందు మొదట మొబైల్ షాపు నడిపి, తరువాత క్రికెట్ బెట్టింగ్స్ ప్రారంభించాడు. 'రాధా ఎక్స్ఛేంజ్' పేరుతో బెట్టింగ్ యాప్ సృష్టించి యువతను మోసం చేశాడు. ప్రభుత్వ ఉద్యోగులు సైతం అతని వలలో చిక్కుకున్నారు. పోలీసులు చందును అరెస్టు చేసి, అతను కొనుగోలు చేసిన ఆస్తులను గుర్తించారు. ఐదేళ్ల క్రితం చిన్న మొబైల్ షాపు ప్రారంభించాడు. కొద్ది రోజుల తర్వాత చందు క్రికెట్ బెట్టింగ్స్‌లోకి దిగాడు.. ఆ తర్వాత ఈజీగా డబ్బులు సంపాదించాలనే దురాశతో తానే సొంతంగా బెట్టింగ్ యాప్ తయారు చేయించాడు. యువతకు ఐడీలు ఇచ్చి డబ్బులు పెట్టుబడి పెట్టమని ఆశ పెట్టాడు.

"రాధా ఎక్స్ఛేంజ్" పేరుతో బెట్టింగ్ యాప్‌లో డబ్బులు పెట్టుబడి పెడితే రెట్టింపు అవుతుందని మాయ మాటలు చెప్పాడు. కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు కూడా మనోడి ట్రాప్‌లో పడ్డారు. ఈ బెట్టింగ్ దెబ్బకు పలమనేరుకు చెందిన ఒక కానిస్టేబుల్ అప్పుల బాధతో ఆత్మహత్యకు ప్రయత్నించాడు. అలాగే నేలపల్లెకు చెందిన ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగి రూ.70 లక్షలు పోగొట్టుకున్నాడు. వెంటనే అతడు పోలీసుల్ని ఆశ్రయించాడు.. పోలీసులు



వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. అయితే చందు ముందుగానే అలర్ట్ అయ్యాడు. ముందుగానే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఇచ్చిన ఫిర్యాదుపై నమోదైన కేసులో బెయిల్ తెచ్చుకున్నాడు. ఇంతలో రాయలపేటకు చెందిన లక్ష్మీనారాయణ చందుపై మరో ఫిర్యాదు అందింది.. తాను కూడా ఇదే యాప్‌లో రూ.2 లక్షలు పోగొట్టుకున్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మరో కేసు కూడా నమోదైంది. ఈ కేసులో చందూ మాత్రమే కాదు మరో 11మందిని కూడా చేర్చారు. చందును ఆదివారం రోజు పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు పోలీసులు. చందు బెట్టింగ్ యాప్ ద్వారా సంపాదించిన డబ్బులతో చిత్తూరు, తిరుపతి, హైదరాబాద్, బెంగళూరులో భవనాలు, స్థలాలు కొనుగోలు చేశాడు. సొంత ఊరిలో ఖరీదైన భవనం నిర్మించాడు.. ఇంటిలో ఫేస్‌లాక్ సిస్టం కూడా ఏర్పాటు చేయడం కొసమెరుపు. ఆ ఇంట్లోని ప్రతి గదిలో లేటెస్ట్ ఫర్నీచర్ కూడా ఉంది. చందు బంగారం, ఖరీదైన ల్యాప్‌టాప్‌లు మొబైల్స్, రూ.70 లక్షలు ఖరీదైన కారు, బైక్‌లు కూడా కొనుగోలు చేశాడు.

## ఇకపై ప్రతి శనివారం .. అసెంబ్లీలో మంత్రి ప్రకటన

ఆంధ్రప్రదేశ్: ఏపీలోని పేదలకు ప్రభుత్వం తీపికబురు వినిపించింది. టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ శుభవార్త చెప్పారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు జరుగుతున్న సంగతి తెలిసిందే. సమావేశాల్లో భాగంగా సోమవారం జరిగిన ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో.. పలువురు ఎమ్మెల్యేలు ఏపీలో టిడ్కో ఇళ్ల పరిస్థితిపై ప్రశ్నలు అడిగారు. వీటికి సమాధానం ఇచ్చిన మంత్రి నారాయణ.. 2026 జూన్ నెలాఖరులోపు రాష్ట్రంలోని 2,61,640 టిడ్కో ఇళ్లను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఆ దిశగా ముందుకెళ్తున్నట్లు వివరించారు. అలాగే ఎక్కడైనా టిడ్కో ఇళ్లు పూర్తి అయితే.. ప్రతి శనివారం వాటిని లబ్ధిదారులకు అందించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి నారాయణ అసెంబ్లీలో ప్రకటించారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.



మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా టిడ్కో ఇళ్ల నిర్మాణంతో పాటుగా కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలు, మౌలిక వసతుల కల్పన కోసం రూ.7280 కోట్లు అవసరం అవుతాయని మంత్రి నారాయణ వివరించారు. ఈ నిధులను వివిధ బ్యాంకుల నుంచి రుణాల రూపంలో, హడ్కో ద్వారా సమీకరిస్తున్నట్లు తెలిపారు. టిడ్కో ఇళ్ల విషయానికి వస్తే 2014–19 మధ్యకాలంలో కేంద్రం ఏపీకి 7,01,481 టిడ్కో ఇళ్లు కేటాయించింది. వీటిలో సుమారుగా ఐదు లక్షల ఇళ్ల నిర్మాణానికి అనుమతులు లభించాయి. అనంతరం ఈ ఇళ్ల నిర్మాణానికి టెండర్లు కూడా పిలిచారు. అయితే వైసీపీ ప్రభుత్వం వీటిని 2,61,640 కు తగ్గించిందని మంత్రి నారాయణ ఆరోపించారు. ఆ ఇళ్ల నిర్మాలను కూడా పూర్తి చేయలేదని నారాయణ విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టిడ్కో ఇళ్ల మీద ప్రత్యేక దృష్టి సారించి.. త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటోందని వివరించారు.

మరోవైపు ప్రశ్నోత్తరాల సమయంలో ప్రాథమిక పాఠశాలల్ని, ప్రాథమికోన్నత పాఠశాలల్లో విలీనంపై ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు మంత్రి నారా లోకేష్‌ను ప్రశ్న అడిగారు. వైసీపీ హయాంలో చాలా ప్రాథమిక పాఠశాలలను.. అప్పర్ ప్రైమరీ స్కూళ్లలో విలీనం చేశారని.. దీని వలన విద్యార్థుల్ను ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీనిని పరిష్కరించాలని మంత్రి లోకేష్‌ను కోరారు. ఈ ప్రశ్నకు సమాధానం ఇచ్చిన లోకేష్.. ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడు అనేది తమ లక్ష్యమని అన్నారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయుల నియామకం, గదుల నిర్మాణం జరుగుతోందని వివరించారు. పాఠశాల భవన నిర్మాణాల కోసం దాతల సహకారం కోరుతున్నామని.. సహకరించిన వారి పేర్లను భవనాలపై ఉండేలా చూస్తామని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నో అడ్మిషన్ బోర్డులు ఉండాలనేదే తమ లక్ష్యమని నారా లోకేష్ స్పష్టం చేశారు.

## దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ చేతుల పంపిణీ..

గుంటూరు: జిల్లా మంగళగిరి రోటరీ క్లబ్ దివ్యాంగుల కోసం 'మంగళకరం–2025' పేరుతో ఉచిత కృత్రిమ చేతుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. అక్టోబరు 13 నుంచి 17 వరకు మంగళగిరిలోని వీటీజేఎం డిగ్రీ కాలేజీలో జర్మనీ నుంచి తెప్పించిన చేతులను పంపిణీ చేస్తారు. సహాయం కోసం 72074 03150 నంబర్‌కు ఫోన్ చేసి పేరు నమోదు చేసుకోవా లని రోటరీ క్లబ్ కోరింది. గతంలో కూడా రోటరీ క్లబ్ దివ్యాంగులకు కృత్రిమ కాళ్లను పంపిణీ చేసింది.

'మంగళకరం–2025' పేరుతో దివ్యాం గులకు ఉచితంగా కృత్రిమ చేతులు పంపిణీ చేయను న్నారు. అక్టోబరు 13 నుంచి 17 వరకు మంగళగిరిలోని వీటీజేఎం అండ్ ఐవీటీఆర్ డిగ్రీ కాలేజీలో ఈ పంపిణీ జరుగుతుంది. జర్మనీ నుంచి తెప్పించిన కృత్రిమ చేతులను రెండు తెలుగు రాష్ట్రాలలోని దివ్యాంగులకు అమర్చనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఎకో పార్కులో విడు దల చేశారు. ఈ మేరకు దివ్యాంగులకు సమా చారం అందించేందుకు ఒక హెల్ప్‌లైన్ నంబర్ ను కూడా అందుబాటులోకి తీసుకొ చ్చారు. సహాయం కావాల్సిన వారు 72074 03150 నంబర్‌కు ఫోన్ చేసి పేరు నమోదు చేసుకోవా లని కోరారు రోటరీ క్లబ్ అధ్యక్షుడు పి.రాజ శేఖర్, రోటరీ చార్టర్ అధ్యక్షుడు అనిల్ చక్రవర్తి. దివ్యాంగులకు సహాయం చేయడానికి రోటరీ క్లబ్ ఎన్నో కార్యక్రమాలను చేపట్టింది. గతంలో కృత్రిమ కాళ్లను కూడా పంపిణీ చేశారు.. తాజాగా కృత్రిమ చేతుల్ని పంపిణీ చేయాలని నిర్ణయించారు. మంగళగిరి, జూబ్లీహిల్స్ రోటరీ క్లబ్‌లు కలిసి మూడు నెలల క్రితం తెలుగు రాష్ట్రాలలోని 130 మంది దివ్యాంగులకు సహాయం చేశారు. 'శ్రీ పాదం' అనే ప్రాజెక్టు ద్వారా వారికి 'ప్రభ ఫుట్' కంపెనీ తయారు చేసిన కృత్రిమ చేతుల్ని అందించారు. మంత్రి నారా లోకేశ్ మంగళగిరిలో స్వయంగా వీటిని పంపిణీ చేశారు. గుజరాత్‌లోని షా కేవేల్ డఫ్ అండ్ డంబ్ ట్రస్ట్ అనే సంస్థ 'ప్రభ ఫుట్'లను తయారు చేస్తోంది. పీఎన్ఆర్ సొసైటీ దీని డిజైన్ చేసింది. ఈ కృత్రిమ కాళ్లకు మోకాలి మెకానిజం కూడా ఉంది. దివ్యాంగులకు ఈ కాళ్ళ తయారీపై ఉచిత శిక్షణ కూడా ఇచ్చారు. ఈ కృత్రిమ కాళ్లు చాలా తేలికగా ఉంటాయి. దృఢమైన ప్లాస్టిక్‌తో వీటిని తయారు చేస్తారు. పాలిప్రొపైలిన్ అనే పదార్థాన్ని వాడతారు. కీళ్ల కోసం స్టీల్, పాదం కోసం పాలీయూరిథేన్ ఫోమ్‌ను ఉపయోగిస్తారు. శరీరానికి ఇబ్బంది లేకుండా బెల్టులు, మెత్తటి లైనింగ్‌లు కూడా అమర్చుతారు. ఈ 'ప్రభ ఫుట్' బరువు కేవలం రెండు కిలోలు మాత్రమే. సామాన్యులకు అందు బాటులో ఉండేలా తక్కువ ధరకే కృత్రిమ అవయవాలను అందుబాటులోకి తెచ్చారు. వీటి తో నడవడానికి, మెట్లు ఎక్కడానికి, వాహనాలు నడపడానికి ఇబ్బంది ఉండదు. మోకాలి పైకి అమర్చే కాలు రూ.13,600, మోకాలి కిందకు అమర్చే కాలు రూ.6,300. అదే ఎలక్ట్రానిక్ సెన్సార్లతో పనిచేసే కాలు అయితే రూ.3 లక్షల నుంచి 12 లక్షల వరకు ఉంటుంది. జైపూర్ ఫుట్ తక్కువ ధరకే లభించినా బరువు ఎక్కువ. మోకాలి పైభాగం నుంచి జైపూర్ కాలు అమర్చ డానికి రూ.3–4 వేలు అవుతుంది. దీని బరువు 4–5 కిలోలు ఉంటుంది. మోకాలి కింది నుంచి అమర్చాలంటే రూ.2–3వేలకు దొరు కుతుంది. దీని బరువు 3–4 కిలోల వరకు ఉంటుంది. 2023, 2024లో 'మంగళకరం' పేరుతో 727 మందికి కృత్రిమ చేతులు అందించారు.



## ఎందుకంత కక్ష

పెళ్లి సంబంధం కుదిరింది.. కట్నకానుకల కింద ఇల్లు ఇస్తామని అమ్మాయి తరపు వాళ్లు చెప్పారు.. తీరా అక్కడికి వెళ్లి చూస్తే ఇల్లు లేదు.. పెళ్లి ఆగిపోయింది.. జగన్మోహన్ రెడ్డి చేసిన పని వల్ల ఒక అమ్మాయి జీవితం నాశనం అయ్యింది.. అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు. ప్రజావేదికను కూల్చిన వ్యక్తి ఇళ్లను కూడా కూల్చేస్తారని ఎవరూ ఊహించలేదని బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అన్నారు. శాసనసభ సమావేశాల్లో కీలక వ్యాఖ్యలు చేశారు. అందరికీ ఇళ్లు వంటి మంచి కార్యక్రమాన్ని గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని విమర్శించారు. బలహీన వర్గాలంటే జగన్‌కు ఎందుకంత కక్షనో అర్థం కావట్లేదన్నారు. ఇసుక పాలసీని తీసుకొచ్చి నిర్మాణ రంగాన్ని నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడే పరిస్థితికి తీసుకొచ్చారన్నారు. కాంట్రాక్టర్లను కూడా వేధించి ఇబ్బందికి గురి చేసిన ఘనుడు జగన్ అని ఎద్దేవా చేశారు. విధ్వంసానికి మరోపేరు ఆయనే అని మండిపడ్డారు.

## అపార్ట్‌మెంట్‌లో పేలిన వాషింగ్ మెషీన్, గ్యాస్ సిలిండర్



విశాఖపట్నం: ఓ అపార్ట్‌మెంట్‌లో వాషింగ్ మెషీన్, గ్యాస్ సిలిండర్ పేలిన ఘటన సోమవారం ఉదయం చోటు చేసుకుంది. అపార్ట్‌మెంట్‌లో ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించడంతో చుట్టు పక్కల వారు భయభ్రాంతులకు గురయ్యారు. అయితే, అదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. విమాననగర్ లైన్ నెంబర్ 6లో ఉన్న సంపంగినీస్ సిగ్నేచర్స్ అపార్ట్‌మెంట్ మూడో ఫ్లోర్‌లోని ఫ్లాటులో సోమవారం ఉదయం ఈ అగ్ని ప్రమాదం జరిగింది. ఇంటిలో సభ్యులు ఎవరి పనిలో వారు ఉండగా.. ముందుగా కిచెన్‌లో మంటలు చెలరేగాయి. ఆ తర్వాత ఆ మంటలు బాల్కనీలో ఉన్న వాషింగ్ మెషీన్‌కి వ్యాపించాయి. మంటలను గమనించిన ఇంట్లోని సభ్యులు, మిగిలిన ఫ్లాట్లలో ఉన్నవారు హుటాహుటిన రంగంలోకి దిగారు. మంటలను అదుపుచేసేందుకు ప్రయత్నించారు. వాళ్లు మంటలను ఆపే ప్రయత్నం చేస్తున్న క్రమంలో బాల్కనీలో ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది. ఈ పేలుడు ధాటికి బాల్కనీ గోడ కూలిపోయింది. కిచెన్‌లో చిమ్నీ సహా గాజు వస్తువులన్నీ పేలుపోయాయి. ఈ గాజు పెంకులు గుచ్చుకుని ముగ్గురికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న మద్రిపాలెం అగ్నిమాపక సిబ్బంది.. హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. గాయపడినవారిని కేజీహెచ్‌కు తరలించారు.

## కుక్కను తప్పించబోయి.. ముగ్గురు ప్రాణాలు బలి



గుంటూరు: పెద్దలకు పిండప్రదానం చేసేందుకు వెళ్తున్న కుటుంబ సభ్యులను మృత్యువు కబళించిన హృదయ విదారక ఘటన జరిగింది. హైవేపై వేగంగా వెళ్తున్న కారుకి కుక్క అడ్డంగా రావడంతో దాన్ని తప్పించే క్రమంలో కారు అదుపుతప్పి ఘోర ప్రమాదం జరిగిపోయింది. గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన దామర్ల లక్ష్మణ్, వెంకటసుబ్బాయమ్మ దంపతులు రెండు దశాబ్దాల నుంచి తిరుపతి పోస్టల్ కాలనీలో ఉంటున్నారు. పాత రేణిగుంట రోడ్డులో రేడియేటర్ రిపేర్ షాప్‌ను నిర్వహిస్తున్నారు. వీరికితోడుగా రెండో కుమారుడు ధనంజయ ఉండగా పెద్ద కుమారుడు గణేష్‌బాబు ఆటోనగర్‌లో మరో షాప్ నడుపుతు న్నారు. లక్ష్మణ్ కుమార్తె గీత 15 ఏళ్ల కిందట మృతిచెందగా ఆమెతోపాటు ఇతర పెద్దలకు మహాలయ అమావాస్య రోజు పిఠాపురం సమీపంలోని కోటిలింగాల రేవులో పిండ ప్రదానం చేద్దామని శనివారం రాత్రి 10 గంటల 30 నిమిషాలకు బయలుదేరారు. లక్ష్మణ్‌తోపాటు భార్య, పెద్ద కుమారుడు గణేష్‌బాబు, కోడలు పద్మజ, మనవడు హేమంత్ కారులో ఉన్నారు. బాపట్ల జిల్లా మార్టూరు సమీపంలోని కోలాలపూడి వద్ద అడ్డుగా వచ్చిన కుక్కను తప్పించే క్రమంలో కారు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న సిమెంటు దిమ్మెలను బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో 70 ఏళ్ల లక్ష్మణ్, 65 ఏళ్ల సుబ్బాయమ్మ, 25 ఏళ్ల హేమంత్ అక్కడికక్కడే దుర్మరణం చెందారు. తీవ్రంగా గాయ పడిన గణేష్, పద్మజలను పోలీసులు మార్టూరు సీహెచ్‌సీలో చేర్పించి ప్రాథమిక వైద్యం అందించారు. అనంతరం గుంటూరు తరలించారు.

తెలుగు సినీ ఇండస్ట్రీలో మెగాస్టార్ చిరంజీవి పేరు ఒక చరిత్రగా, శిఖరాగ్రంగా నిలిచింది. ఆయన తెరపై చూపించిన ఎనర్జీ, నటనలోని వైవిధ్యం, డ్యాన్స్, సామాజిక స్పృహ కలిగిన పాత్రలతో కోట్లాది మంది అభిమానుల మనసులు గెలుచుకున్నారు. 150కి పైగా చిత్రాల్లో నటించిన ఆయన సినీ ఇండస్ట్రీకి వచ్చే ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారు. కేవలం సినీ రంగంలోనే కాకుండా రాజకీయాలు, సేవా కార్యక్రమాల ద్వారా కూడా చిరంజీవి తన ఖ్యాతిని పెంచుకుంటూ వచ్చారు. 1978 సెప్టెంబర్ 22న విడుదలైన "ప్రాణం ఖరీదు" సినిమాతో చిరంజీవి తన సినీ ప్రయాణాన్ని ప్రారంభించారు. కొణిదెల శివ శంకర వరప్రసాద్‌గా మొదలైన ఈ ప్రయాణం "చిరంజీవి"గా తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచింది. సినీ రంగంలోకి అడుగుపెట్టి 47 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని గుర్తుచేసుకుంటూ మెగాస్టార్ తన అభిమానులతో ఒక భావోద్వేగ ట్వీట్ చేశారు.

'22 సెప్టెంబర్ 1978 'కొణిదెల శివ శంకర వరప్రసాద్' అనబడే నేను "ప్రాణం ఖరీదు" చిత్రం ద్వారా 'చిరంజీవిగా' మీకు పరిచయం

# 47 ఇయర్స్ ఇండస్ట్రీ... అభిమానులకి ఎమోషనల్ నోట్



అయ్యి నేటితో 47 ఏళ్లు దిగ్విజయంగా పూర్తయ్యాయి. ఈ చిత్రం ద్వారా నాకు నటుడిగా ప్రాణం పోసి మీ అన్నయ్యగా, కొడుకుగా, మీ కుటుంబ సభ్యుడిగా, మెగాస్టార్‌గా అనుక్షణం నన్ను ఆదరించి, అభిమానించిన తెలుగు సినిమా ప్రేక్షకులకు నేను ఎల్లప్పుడూ కృతజ్ఞుడనై ఉంటాను. నేటికి 155 సినిమాలను నేను పూర్తి చేసుకున్నాను అంటే అందుకు కారణం నిస్వార్థమైన మీ ప్రేమ. ఈ 47 ఏళ్ళలో నేను పొందిన ఎన్నో అవార్డులు, గౌరవ మర్యాదలు నావి కావు, మీ అందరివీ, మీరందించినవి. మనందరి మధ్య ఈ ప్రేమానుబంధం ఎల్లప్పటికీ ఇలాగే కొనసాగాలి అని కోరుకుంటూ... కృతజ్ఞతలతో మీ చిరంజీవి' అంటూ ఆయన భావోద్వేగంగా ట్వీట్ చేశారు. చిరంజీవికి సంబంధించి ఈ అరుదైన ఘట్టాన్ని పురస్కరించుకుని మెగాఫ్యాన్స్ 47%YearsOfChiranjeeviEra అనే హ్యాష్ ట్యాగ్‌ని సోషల్ మీడియాలో ట్రెండ్ చేస్తున్నారు. అవుతోంది. చిరంజీవి సినీ కెరీర్‌లోని గుర్తుండిపోయే సినిమా సన్నివేశాలు, పాటలు, డైలాగులను షేర్ చేస్తూ ఆయనకు విషెస్ చెబుతున్నారు. సరిగ్గా నెల రోజుల క్రితమే 70వసంతాలు పూర్తిచేసుకున్న చిరంజీవి ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. విశ్వంభర, మన శంకర వరప్రసాద్ గారు చిత్రాల్లో నటిస్తోన్న ఆయన బాబీతో ఓ సినిమాని ఫైనల్ చేశారు. ఈ మూవీ దసరాకి సెట్స్ మీదికి వెళ్లనుంది. అనిల్ రావిపూడి డైరెక్షన్లో తెరకెక్కుతోన్న 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం సంక్రాంతికి రిలీజ్ కానుంది.

# ఊరిస్తోన్న ఆ రికార్డు..

పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ .. ఆ పేరు వింటేనే ఫ్యాన్స్ పూనకాలతో ఊగిపోతారు. సాధారణంగా హీరోలకు ఫ్యాన్స్ ఉంటారు. కానీ హీరోలనే ఫ్యాన్స్‌గా మార్చుకునే అరుదైన హీరో పవన్ కళ్యాణ్. ఆయన్నుంచి సినిమా వస్తుందంటే చాలు ఇండస్ట్రీలో పండగ వాతావరణం నెలకొంటుంది. ఎప్పుడెప్పుడు చూద్దామా ఆ సినిమా చూద్దామా అని ప్రేక్షకులు ఉవ్విళ్లూరుతుంటారు. తాజాగా పవన్ కళ్యాణ్ నటించిన ' ఓజీ ' చిత్రం విడుదలకు సిద్ధమైంది. యంగ్ డైరెక్టర్ సుజీత్ దర్శకత్వంలో డీవీవీ దానయ్య నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 25న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కాబోతుంది. ఈ చిత్రంలో ప్రియాంక మోహన్ హీరోయిన్, బాలీవుడ్ స్టార్ ఇమ్రాన్ హష్మీ విలన్‌గా, అర్జున్ దాస్, శ్రియా రెడ్డి, ప్రకాష్‌రాజ్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి వరల్డ్ వైడ్‌గా రూ.150 కోట్లకు పైగా ప్రీ రిలీజ్ బిజినెస్ కాగా.. రూ.300 కోట్ల గ్రాస్ టార్గెట్‌గా బరిలోకి దిగుతోంది.

కొత్త తో.. ఒక కుటుంబానికి రోజువారీ వస్తువులపై ఎంత ఆదా అవుతుంది? లెక్కలు ఇవే

పవన్ కళ్యాణ్‌కి ఎవరెస్ట్ అంత క్రేజ్ ఉన్నా ఓ రికార్డు మాత్రం ఆయనకి అందని ద్రాక్షలా మారింది. అగ్ర హీరోలైన ప్రభాస్, ఎన్టీఆర్, రామ్‌చరణ్, అల్లు అర్జున్ తదితరులు రూ.100 కోట్ల నెట్ క్లబ్‌లో చేరగా... పవన్ కళ్యాణ్‌కి అందులో ఇంకా చోటు దక్కలేదు. ఇప్పటివరకు పవన్ కళ్యాణ్ నటించిన ఆరు సినిమాలు రూ.100 కోట్ల గ్రాస్ దాటాయి. గబ్బర్‌సింగ్, అత్తారింటికి దారేది, సర్దార్ గబ్బర్‌సింగ్, భీమ్లానాయక్, వకీల్‌సాబ్, బ్రో.. చిత్రాలు రూ.100 కోట్లు సాధించాయి. వరుసగా మూడు చిత్రాలతో వంద కోట్ల రూపాయలు సాధించిన హీరోగా పవన్ ఖాతాలో అరుదైన రికార్డు చేరింది. పవన్ తన కెరీర్లో మొత్తం ఆరుసార్లు వంద కోట్ల గ్రాస్ సాధించాడు. అయితే ఆయన సినిమాల్లో ఇప్పటివరకు ఏ సినిమా కూడా రూ.100 కోట్ల నెట్ కలెక్షన్లు సాధించలేదు. రూ.100 కోట్ల నెట్ సాధించిన హీరోలంతా పాన్ ఇండియా చిత్రాలతో ఆ ఘనత సాధించారు. కానీ పవన్ మాత్రం రీజనల్ సినిమాలు, రీమేక్ సినిమాలనే ఇన్నాళ్లూ నమ్ముకున్నారని, అందుకే రూ.100 కోట్ల నెట్ ఆయనకు సాధ్యం కాలేదని ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు. 'బ్రో' రిలీజ్ టైమ్‌లో ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి వైసీపీ ప్రభుత్వం టిక్కెట్ రేట్లు భారీగా తగ్గించడం వల్ల కలెక్షన్లపై తీవ్ర ప్రభావం పడిందని, లేదంటే పవన్ కళ్యాణ్ ఆ సినిమాతో రూ.100 కోట్ల నెట్ కొట్టేసేవాడని ఫ్యాన్స్ అంటుంటారు.

మొన్న వచ్చిన ' హరిహర వీరమల్లు ' టాక్ చూశాక రూ.100 కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయమనించింది. కానీ రెండ్రోజులకే కలెక్షన్లు పడిపోవడంతో డిజాస్టర్ అయి నిర్మాతతో పాటు బయ్యర్లకు కూడా భారీ నష్టాలొచ్చాయి. రూ.200 కోట్లకు పైగా బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం కనీసం రూ.90 కోట్ల నెట్ కూడా రాబట్టలేకపోయింది. దీంతో ఇప్పుడు పవన్ కళ్యాణ్‌తో పాటు ఆయన ఫ్యాన్స్



ఆశలన్నీ 'ఓజీ'పైనే పెట్టుకున్నారు. ఈ చిత్రానికి ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ.150 కోట్లకి పైగానే బిజినెస్ అయింది. రూ.300 కోట్లకు పైగా గ్రాస్ సాధిస్తేనే బ్రేక్ ఈవెన్ సాధిస్తుందని ట్రేడ్ నిపుణులు అంచనా కట్టారు. దీంతో ఈసారి పవన్ కళ్యాణ్ కెరీర్ బెస్ట్ సాధిస్తాడని ఫ్యాన్స్ ఆశలు పెట్టుకున్నారు. మరి వారి ఆశల్ని 'ఓజీ' అయినా నెరవేరుస్తుందో లేదో చూడాలి.

# అయోధ్యలో మంచు మనోజ్..

మంచు మనోజ్ విలన్‌గా నటించిన మిరాయ్ చిత్రం ఘన విజయం సాధించింది. తేజ సజ్జా హీరోగా నటించిన ఈ సినిమాలో విలన్‌గా మనోజ్ శక్తివంతమైన నటనతో మెప్పించారు. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించిన ఈ హిట్ తర్వాత, ఆయన అయోధ్యలోని రామ్‌లల్లా దర్శించుకున్నారు. అందుకు సంబంధించిన ఫోటోలను ఆయన షేర్ చేశారు. మిరాయ్ విజయంలో కీలక పాత్ర పోషించినా ప్రమోషన్లలో మనోజ్‌ని తనను పట్టించుకోకపోవడం అభిమానుల్లో అసంతృప్తిని కలిగిస్తోంది.

టాలీవుడ్ నటుడు మంచు మనోజ్( %మీఖఅఎష్ట్రబ మీఖఅశీయ% ) చాలా కాలం తర్వాత తన కెరీర్‌లో పెద్ద విజయాన్ని అందుకున్నారు. యంగ్ హీరో తేజ సజ్జా ప్రధాన పాత్రలో, కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కిన

చిత్రంలో విలన్‌గా నటించిన మనోజ్ అద్భుతమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సినిమా విడుదలైన వెంటనే ఆయన పోషించిన పాత్రకు విశేషమైన ప్రశంసలు లభించాయి. బాక్సాఫీస్ వద్ద కూడా సినిమా రికార్డు స్థాయిలో వసూళ్లు సాధించి ఈ ఏడాది టాలీవుడ్‌లో బిగ్గెస్ట్ హిట్స్‌లో ఒకటిగా నిలిచింది. ఈ ఆనందాన్ని తన కుటుంబంతో పాటు ఫ్యాన్స్‌తో షేర్ చేసుకున్న మనోజ్ అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నాడు.

'మిరాయ్' సక్సెస్ మూడ్‌లో ఉన్న మంచు మనోజ్ తన జీవితంలోని ప్రత్యేక క్షణాలని పంచుకున్నారు. తాజాగా ఆయన అయోధ్యలోని రామ మందిరాన్ని దర్శించారు. అందుకు సంబంధించిన ఫోటోలను షేర్ చేసిన ఆయన.. 'అయోధ్యలోని రామ మందిరంలో ప్రతి అడుగు రామ్‌లల్లా ఆధ్యాత్మిక కాంతితో, దివ్య సాన్నిధ్యంతో నిండిపోయింది. మన అందరి ఆనందం, ఆరోగ్యం, విజయం కోసం ఆయన్ని ప్రార్థించా' అని రాసుకొచ్చారు. చాలాకాలం తర్వాత ఇండస్ట్రీలోకి రీఎంట్రీ ఇచ్చిన మనోజ్‌కి 'మిరాయ్' సక్సెస్ బూస్టప్ ఇచ్చిందనే చెప్పాలి. ఈ క్రేజ్‌తో ఆయనకు మరిన్ని అవకాశాలు రానున్నట్లు తెలుస్తోంద. చిరంజీవి, బాబీ కాంబినేషన్లో తెరకెక్కే చిత్రంలో మనోజ్‌ని విలన్ పాత్ర కోసం పరిశీలిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. అదే నిజమైతే మనోజ్ పంట పండినట్లేనని చెప్పాలి.



మిరాయ్ చిత్ర విజయంలో మనోజ్ పాత్ర ఎంతో కీలకంగా ఉన్నా ప్రమోషన్లలో మాత్రం ఆయన్ని పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మేకర్స్ ఫోకస్ మొత్తం హీరోపైనే పెట్టారని, మిగతా క్యాస్టింగ్ పట్టించుకోకపోవడం సరికాదని కామెంట్లు చేస్తున్నారు. ఇటీవల సక్సెస్ టూర్‌లో భాగంగా 'మిరాయ్' టీమ్ అమెరికాకు వెళ్లింది. అందులో హీరో తేజ సజ్జా, డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని, ప్రొడ్యూసర్ టీజీ విశ్వప్రసాద్ మాత్రమే ఉన్నారు. అయితే విలన్ పాత్రలో నటించి మెప్పించిన మంచు మనోజ్‌ని తీసుకెళ్లకపోవడంపై ఆయన ఫ్యాన్స్ మండిపడ్డారు. సినిమాలో హీరో కంటే మనోజ్‌కే ఎక్కువ పేరు రావడాన్ని సహించలేక కావాలనే ఆయన్ని తొక్కేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. మొత్తమ్మీద మనోజ్‌కి మంచి రోజులు వచ్చినట్లే.

# అంచనాలు పెంచేసిన రిషబ్ శెట్టి




కన్నడ సెన్సేషనల్ మూవీ 'కాంతార'కు ప్రీక్వెల్‌గా వస్తున్న పాన్ ఇండియా చిత్రం 'కాంతార చాప్టర్-1'. భారీ అంచనాలతో దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ ట్రైలర్ తాజాగా విడుదలైంది. రెబల్ స్టార్ ప్రభాస్ తన సోషల్ మీడియా ద్వారా ట్రైలర్ లాంచ్ చేసి, చిత్ర బృందానికి తన బెస్ట్ విషెస్ అందజేశారు. రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం, విడుదలైన తొలి భాగానికి ఏమాత్రం తగ్గదని ఈ ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. ట్రైలర్ మొత్తం రిషబ్ శెట్టి లుక్స్, పవర్ ఫుల్ డైలాగ్స్, గూస్ బంప్స్ తెప్పించే బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్‌తో నిండిపోయింది. ముఖ్యంగా, రిషబ్ శెట్టి తన పాత్రలో అద్భుతంగా ఒదిగిపోయారు. పౌరాణిక అంశాలు, ప్రకృతి, మానవ సంబంధాలను మేళవించి చిత్రీకరించిన విధానం ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. గతంలో 'కాంతార'తో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన రిషబ్, ఈసారి కూడా అదే మ్యాజిక్ రిపీట్ చేసేందుకు సిద్ధమయ్యారని తెలుస్తోంది. రుక్మిణీ వసంత్ కథానాయికగా నటించిన ఈ చిత్రాన్ని హొంబలే ఫిల్మ్స్ నిర్మించింది. విజయ దశమి సందర్భంగా అక్టోబర్ 2న ఈ సినిమా థియేటర్లలోకి రానుంది.

# మూడేళ్లూ ఫుల్ బిజీ

ప్రముఖ నిర్మాత, మూవీ మొఘల్‌గా ప్రసిద్ధి చెందిన డి.రామానాయుడు వారసుడిగా 'కలియుగ పాండవులు' చిత్రంతో హీరోగా ఎంట్రీ చేశారు వెంకటేష్. కుటుంబ కథా చిత్రాల్లో నటిస్తూ ఫ్యామిలీ హీరోగా ప్రేక్షకుల చేత జేజేలు కొట్టించుకున్నారు. తనతోటి హీరోలైన చిరంజీవి, బాలకృష్ణ యాక్షన్ చిత్రాల్లో నటిస్తూ మాస్ హీరోలుగా పేరు తెచ్చుకోగా వెంకీ మాత్రం ఎక్కువగా కుటుంబ చిత్రాల్లోనే నటిస్తూ స్పెషల్ ఇమేజ్ తెచ్చుకున్నారు. కొన్నాళ్లుగా సరైన హిట్ లేని వెంకటేష్ మొన్న సంక్రాంతికి ' సంక్రాంతికి వస్తున్నాం 'తో బ్లాక్‌బస్టర్ అందుకు న్నారు. ఏకంగా రూ.300 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టిన ఈ చిత్రంతో సీనియర్ హీరోల్లో ఈ రికార్డు సాధించిన మొదటి హీరోగా గుర్తింపు పొందారు. కొన్నాళ్లుగా కథలు వింటోన్న వెంకటేష్ ఇకపై వరుస సినిమా లు చేసేందుకు సిద్ధమయ్యారు. అం గీకరించిన సినిమాల కోసం త్వరలో నే కెమెరా ముందుకు రానున్నారు. మెగాస్టార్ చిరంజీవి హీరోగా, యంగ్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతు న్న 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాలో వెంకటేశ్ ఓ కీలక పాత్ర చేయడానికి అంగీకరించిన సంగతి తెలిసిందే. ఈ మూవీ కోసం ఆయన అక్టోబర్ 20 నుంచి సెట్‌లో అడుగుపెట్టనున్నారు. ఇందులో వెంకటేష్‌ది కీలకమైన పాత్ర అని చెబుతున్నారు.

ఇప్పటికే లాంఛనంగా ఈ సినిమా ప్రారంభం కాగా అక్టోబర్ 6 నుంచి షూటింగ్ ప్రారంభం కానుంది. దీంతో పాటు 'దృశ్యం 3'తో పాటు, నందమూరి బాలకృష్ణతో కలిసి ఓ సినిమాలో నటించనున్నారు. ఈ లైనప్ చూసుకుంటే వెంకటేష్ వచ్చే రెండు మూడేళ్ల వరకు బిజీగా ఉండనుండటం ఖాయంగా కనిపిస్తోంది. మొత్తమ్మీద వెంకటేశ్ కెరీర్‌లో గోల్డెన్ ఫేజ్ రాబోతుందని ఆయన ఫ్యాన్స్ సంబరపడిపోతున్నారు. వెంకటేశ్, అనిల్ రావిపూడి కలయికతో 2025 సంక్రాంతికి విడుదలైన 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రం భారీ విజయం సాధించింది. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ కథానాయికలుగా నటించిన ఈ సినిమాకి సంబంధించిన ఈ మూవీ ఈ ఏడాది సంక్రాంతి విన్నర్‌గా నిలిచింది. తెలుగులో అత్యధిక కలెక్షన్లు సాధించిన రీజనల్ మూవీగా అప్పటివరకు రూ.212 కోట్లతో ఉన్న 'గుంటూరు కారం' చిత్రాన్ని 'సంక్రాంతికి వస్తున్నాం' దాటేసింది.




# నటి జాక్వెలిన్‌కు సుప్రీంలో ఎదురుదెబ్బ

మనీ లాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బాలీవుడ్ నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌కు ఎదురుదెబ్బ తగిలింది. తనపై ఉన్న రూ.215 కోట్ల ఈడీ కేసును కొట్టివేయాలంటూ సుప్రీంకోర్టులో ఆమె పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం నేడు ఆ పిటిషన్‌ను తిరస్కరించింది.

ఆర్థిక నేరగాడు సుకేశ్ చంద్రశేఖర్ ప్రధాన నిందితుడిగా ఉన్న రూ.200 కోట్ల దోపిడీ కేసు లో జాక్వెలిన్‌ను ఈడీ నిందితురాలిగా పరిగణించిన సంగతి తెలిసిందే. దోపిడీ చేసిన డబ్బు నుంచి నటి లబ్ధి పొందినట్లు దర్యాప్తులో గుర్తించామని ఈడీ వర్గాలు వెల్లడించాయి. సుకేశ్ చంద్రశేఖర్ దోపిడీదారు అని జాక్వెలిన్‌కు ముందే తెలుసని, అయినప్పటికీ అతడితో సాన్నిహిత్యాన్ని కొనసాగించారని సదరు వర్గాలు పేర్కొన్నాయి. దాదాపు రూ.200కోట్ల మనీలాండరింగ్ కేసులో ప్రధాన నిందితుడైన సుకేశ్ నుంచి జాక్వెలిన్ ఖరీదైన బహుమతులు అందుకున్నట్లు వార్తలు వచ్చాయి. అత్యంత ఖరీదైన డిజైనర్ బ్యాగులు, జిమ్ సూట్లు, వజ్రాల చెవిపోగులు, బ్రాస్‌లెట్, మినీ కూపర్.

. ఇలా దాదాపు రూ.10కోట్ల విలువైన కానుకలను జాక్వెలిన్, ఆమె కుటుంబసభ్యులకు సుకేశ్ ఇచ్చినట్లు ఈడీ దర్యాప్తులో గుర్తించింది.జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌పై ఉన్న ఈడీ కేసును కొట్టివేయడం కుదరదంటూ గతంలో ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ ఆదేశాలను సవాలు చేస్తూ జాక్వెలిన్ సుప్రీంను ఆశ్రయించారు. నేడు జాక్వెలిన్ పిటిషన్‌ను పరిశీలించిన సుప్రీంకోర్టు.. ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది.



Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,